జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం

NIZAMABAD EDITION

WANTED

గత 15 సంవత్సరాలుగా ప్రజల మన్ననలు పొందుతూ ప్రజల సమస్యలే ధ్యేయంగా పోరాడుతున్న "ప్రజాజ్యోతి" జాతీయ దినపత్రికకు తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ వ్యాప్తంగా జిల్లా స్టాఫ్ రిపోర్టర్, నియోజకవర్గ ఇంఛార్జీలు మరియు మండల రిపోర్టర్లు కావలెను.

అనుభవం కలిగిన రిపోర్టర్లు మరియు చక్కటి వార్తలు రాయగలిగే కొత్తవారికి కూడా అవకాశం కల్పించబడును.

ప్రజాజ్యోతి

సంప్రదించవలసిన నెంబర్లు 9440231967, 7989694528

నిజామాబాద్ | మంగళవారం 12 మే 2026 | సంపుటి : 16 | సంచిక : 98 | పేజీలు : 8 | వెల : 1/- | RNI No. TELTEL/2010/35558

విక్రం సంవత్సరం - పింగళ 2081, ఆషాఢము 3 ఇండియన్ సివిల్ క్యాలెండర్ - 1946, ఆషాఢము 17 పుర్నిమంతా - 2081, ఆషాఢము 16 అమాంత - 2081, ఆషాఢము 3 తిథి శుక్లపక్షం తదియ నక్షత్రం పుష్యమి

Published from NIZAMABAD, WARANGAL, RANGAREDDY, KAMMAM, NALAGONDA http://www.prajajyothinews.com Mail: prajajyothidaily@gmail.com

## కామారెడ్డి టౌన్ పోలీసుల చాకచక్యం శ్లోక లిక్కర్ మార్ట్ చోరీ కేసు ఛేదన




ఇద్దరు అంతర్ జిల్లా నిందితులు అరెస్ట్

అదుపులో ఉన్న ఒక జువెనైల్

50 వేల నగదు చోరీ కేసును ఛేదించిన కామారెడ్డి పోలీసులు

జిల్లా ఎస్పి యం రాజేష్



పక్కా ప్లాన్ ప్రకారమే కొనుగోళ్లలో జాప్యం

కేసీఆర్ హయాంలో వ్యవసాయం పండుగ

ప్రైవేటు వ్యాపారులకు రైతులను తాకట్టు పెడ్తున్న సర్కారు

ప్రభుత్వంపై నిప్పులు చెరిగిన మాజీ మంత్రి వేముల

మోర్తాడ్‌లో రైతులతో కలిసి రాస్తారోకో

## రేవంత్‌రెడ్డి పాలనలో సాగు దండగ..

**మోర్తాడ్**

కాంగ్రెస్ పాలనలో ధాన్యం కొనుగోలు వ్యవస్థ అస్తవ్యస్తంగా మారిందని, రైతులను ఆదుకోవడంలో రేవంత్ ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని మాజీమంత్రి, బాల్కొం డ ఎమ్మెల్యే వేముల ప్రశాంత్‌రెడ్డి మండిపడ్డారు. బీఆర్ఎస్ హయాంలో పండుగలా సాగిన వ్యవసాయం.. కాంగ్రెస్ పాలనలో దండగగా మారిందన్నారు. ధాన్యం కొనుగోళ్లలో సర్కారు నిర్లక్ష్యాన్ని నిరసిస్తూ సోమవారం మోర్తాడ్‌లో నిర్వహించిన ధర్నా, రాస్తారోకోలో వేముల మాట్లాడుతూ.. ప్రభుత్వంపై తీవ్ర స్థాయి లో నిప్పులు చెరిగారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పాటుకు ముందు రైతులు కరెంటు, నీళ్లు, మద్దతు ధర కోసం రోడ్డెక్కాల్సిన పరిస్థితి ఉండేదని, కానీ కేసీఆర్ నాయకత్వంలో పదేళ్ల పాటు వ్యవసాయాన్ని పండుగలా మార్చామని గుర్తు చేశారు. నేడు కాంగ్రెస్ ప్రభుత్వ పాలనలో రైతులు మళ్లీ రోడ్లపై ధర్నాలు చేసే పరిస్థితి వచ్చిందని ఆవేదన వ్యక్తం చేశారు.తెలంగాణ వార్తలు

**నత్తనడకన కొనుగోళ్లు..**

ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభించామని ప్రభుత్వం ప్రచారం చేస్తున్నది తప్పితే క్షేత్రస్థాయిలో పరిస్థితి దారుణంగా ఉన్నదని వేముల అన్నారు. గన్నీ సంచులులేవు, లారీలు అందుబాటులో లేవు, కొనుగోళ్లు నత్తనడకన సాగుతున్నాయని తెలిపారు. లారీలు ఉన్నచోట సంచులు ఉండవు, సంచులు ఉన్నచోట లారీలు ఉండవని మండిపడ్డారు. వర్షాల భయంతో రైతులు తమ ధాన్యాన్ని ప్రైవేట్ వ్యాపారులకు తక్కువ ధరలకు అమ్ముకోవాల్సిన దుస్థితి ఏర్పడిందన్నారు. మద్దతు ధర రూ.2,380 ఉంటే, వ్యాపారులు రూ.1,750లకే కొనుగోలు చేస్తున్నారని, దీనివల్ల రైతులు ఎకరానికి రూ.20 వేల దాకా నష్టపోవాల్సి వస్తున్నదన్నారు. రైస్‌మిల్లర్లు తరుగు పేరిట బహి రంగంగా దోచుకుంటున్నారని, క్వింటాల్‌కు 12 కిలోల - మిగతా2లో

## నిజామాబాద్ నగర పాలక సంస్థ కో ఆప్షన్ సభ్యుల ఎన్నిక ప్రశాంతం





## బండి భగీరథ్ను తక్షణమే అరెస్టు చేయాలి

**బాన్సువాడ/ఆర్మూర్**

బండి సంజయ్‌ను మంత్రి వర్గం నుంచి బర్తరఫ్ చేయాలని, మైనర్‌పై లైంగిక వేధింపుల ఆరోపణలు ఎదుర్కొంటున్న బండి సంజయ్ కుమారుడు బండి భగీరథ్‌ను వెం టనే అరెస్టు చేసి కఠిన చర్యలు తీసుకోవాలని మాజీ ఎమ్మెల్యేలు, బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలతోపాలు పలు సంఘాలు ప్రతినిధులు డిమాండ్ చేశారు. ఈ మేరకు ఉమ్మడి జిల్లాలోని పలు మండలాల్లో రాస్తారోకోలు, ధర్నాలు చేపట్టారు.ఆర్మూర్ పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తా వద్ద విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో ప్లకార్డులతో ఆందోళన చేపట్టారు. బాన్సువాడలోని అంబేద్కర్ చౌరస్తా వద్ద బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో రాస్తారోకో, ధర్నా నిర్వహించి బండి సంజయ్, ఆయన కుమారుడు బండి భగీరథ్ చిత్రపటాలను దహనం చేశారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ నాయకు లు మాట్లాడుతూ.. పోక్సో కేసు నమోదైనా ఇప్పటి వర కూ ఎందుకు అరెస్టు చేయలేదని ప్రశ్నించారు.బండి సంజయ్‌ను మంత్రి పదవి నుంచి తొలగించాలని, ఆయన కుమారుడిని తక్షణమే అరెస్టు చేయాలని డిమాండ్ చేశారు. బాలిక కుటుంబానికి న్యాయం చేయాలని కోరారు. రాష్ట్రంలో శాంతి భద్రతలు పూర్తిగా క్షీణించాయన్నారు.

## కాంగ్రెస్, బీజేపీ కుమ్మక్కు

అందుకే బండి కుమారుడిపై చర్యలు కరువు

పోక్సో కేసు నమోదైనా ఎందుకు అరెస్టు చేయరు?

ఆర్టీసీ మాజీ చైర్మన్ బాజిరెడ్డి గోవర్ధన్



**ఖలీల్‌వాడి**

బీజేపీ, కాంగ్రెస్ కుమ్మక్కయ్యాయని.. కేంద్ర మంత్రి కుమారుడిపై నమోదైన పోక్సో కేసు విషయంలో ప్రభుత్వం, పోలీసు యంత్రాంగం ప్రదర్శిస్తున్న వైఖరే అందుకు నిదర్శనమని ఆర్టీసీ మాజీ చైర్మన్ బాజిరెడ్డి గోవర్ధన్ అన్నారు. బాలికపై వేధింపుల ఆరోపణలు ఎదుర్కొంటున్న వ్యక్తిపై కేసు నమోదై రోజులు గడుస్తున్నా ఎందుకు అరెస్టు చేయడం లేదని, దీని వెనుక రాజకీయ కారణాలున్నాయనే అనుమానాలు మరింత బలపడుతున్నాయని సోమవారం ఓ ప్రకటనలో పేర్కొన్నారు. సామాన్య యువకుడిపై ఇదే ఆరోపణలు వచ్చి ఉంటే పోలీసులు ఇంత నిర్లక్ష్యంగా వ్యవహరించే వారా? అధికార పార్టీల నేతల కుటుంబాలకు ఒక చట్టం.. సాధారణ ప్రజలకు మరో చట్టమా? అని ప్రశ్నించారు. 'బేటీ బచావో' అంటూ దేశానికి ఉపన్యాసాలు ఇచ్చే బీజేపీ నాయకత్వం.. ఇప్పుడు తమ పార్టీ నేత కుటుంబానికి సంబంధించిన అత్యంత సున్నితమైన వ్యవహారంలో ఎందుకు నిశ్శబ్దంగా ఉన్నదో ఉందో సమాధానం చెప్పాలని నిలదీశారు. మహిళల భద్రతపై ప్రతిరోజూ ప్రకటనలు చేసే రాష్ట్ర ప్రభుత్వం కూడా ఈ కేసులో ఎందుకు మూగబోయిందో చెప్పాలని ప్రజలు అడుగుతున్నారన్నారు. బాధిత కుటుంబం తీవ్ర ఒత్తిళ్లు, బెదిరింపులు ఎదుర్కొంటున్నదనే వార్తలు వస్తున్నా అధికార యంత్రాంగం స్పందించకపోవడం మరింత దారుణమని, కేసును బలహీనపర్చేలా తేలికపాటి సెక్షన్లు నమోదు చేయడం, విచారణలో జాప్యం చేయడం అనుమానాలకు దారి తీస్తున్నదన్నారు. మరోవైపు కేంద్రమంత్రి హోదాలో ఉన్న బండి సంజయ్ ప్రత్యర్థి నాయకుల కుటుంబాలపై వ్యక్తిగత దూషణలకు దిగడం ద్వారా అత్యంత నీచ రాజకీయ సంస్కృతికి తెర లేపారన్నారు. ప్రజా జీవితంలోని నాయకులు సంస్కారం, బాధ్యతతో వ్యవహరించాలి గానీ రాజకీయ విభేదాలను కుటుంబాల వరకు తీసుకెళ్లడం ప్రజాస్వామ్య విలువలకు విరుద్ధమన్నారు. ఇలాంటి వారు బీసీలమని బీసీ కార్డును, మున్నూరుకాపులమం టూ కులం కార్డును వాడడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. ఇంత మంది ఆడపిల్లల ఉసురుపోసుకోమని ఏ కులం, ఏ మతం చెప్పదని తెలిపారు.

# ఘనంగా 'విద్యా వారోత్సవాలు' భవిత కేంద్రం, సమ్మర్ క్యాంప్ ప్రారంభం

**కామారెడ్డి ప్రతినిధి మే 11. (ప్రజాజ్యోతి)** విద్యార్థుల విద్యా, సృజనాత్మక మరియు సామాజిక అభివృద్ధిని కాంక్షిస్తూ నిర్వహిస్తున్న "విద్యా వారోత్సవాలు" కార్యక్రమం కామారెడ్డిలో వైభవంగా జరిగింది. ముఖ్య అతిథిగా మున్సిపల్ చైర్‌పర్సన్.... ఈ కార్యక్రమానికి కామారెడ్డి మున్సిపల్ చైర్‌పర్సన్ ఇప్ప ఉమారాణి–శ్రీనివాస్ ముఖ్య అతిథిగా హాజరై, నూతనంగా నిర్మించిన 'భవిత కేంద్ర భవనాన్ని' రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ.. విద్యార్థుల ఉజ్వల భవిష్యత్తుకు విద్యే పునాది అని పేర్కొన్నారు.

ప్రభుత్వ పాఠశాలల్లో మెరుగైన వసతులు కల్పించడం వల్ల విద్యార్థులకు ఎంతో ప్రయోజనం చేకూరుతుందని ఆనందం వ్యక్తం చేశారు. పర్యావరణ పరిరక్షణ – నైపుణ్యాభివృద్ధి

పర్యావరణ హితమే లక్ష్యంగా పాఠశాల ఆవరణలో ఏర్పాటు చేసిన ఇంకుడు గుంతను ఆమె ప్రారంభించారు. వర్షపు నీటిని సంరక్షించాల్సిన బాధ్యత అందరిపై ఉందని గుర్తుచేశారు. ఆ




తర్వాత, విద్యార్థుల్లో దాగి ఉన్న సృజనాత్మకతను వెలికితీసేందుకు ఏర్పాటు చేసిన సమ్మర్ క్యాంప్‌ను ప్రారంభించి, విద్యార్థులు సెలవుల్లో ఇటువంటి శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు. పాల్గొన్న



ప్రముఖులు ఈ వేడుకలో స్థానిక కౌన్సిలర్లు వీరితో పాటు పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు మరియు స్థానిక ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు కార్యక్రమం అత్యంత ఉత్సాహభరిత వాతావరణంలో సాగింది.

# భవిష్యత్ రైతాంగ పోరాటాల నిర్మాణం కోసమే ఏఐయు కె ఎస్ జాతీయ మహాసభలు

## సీపీఐ(ఎంఎల్) మాస్ లైన్ రాష్ట్ర నాయకులు పి రామకృష్ణ వెలడి

**సిరికొండ ( ప్రజా జ్యోతి)**మే 11 భవిష్యత్ రైతాంగ పోరాటాల ఉధృతం చేయడం తో పాటు నిర్మాణం కోసమే మాస్ లైన్ అనుబంధ రైతు సంఘం అయినా అఖిల భారత ఐక్య రైతు సంఘం (ఏఐయు కె ఎస్ ) జాతీయ మహాసభలు ఇల్లందు లో 11,12,13 తేదీల్లో జరుగుతున్నాయని సీపీఐ(ఎంఎల్) మాస్ లైన్ రాష్ట్ర నాయకులు పి రామకృష్ణ వెల్లడి వెల్లడించారు. ఇల్లందు లో జరుగుతున్న జాతీయ ప్రథమ మహాసభ లకు సిరికొండ మండలం నుండి సోమవారం నాడు నాయకులు 50 మంది ప్రత్యేక వాహనాల్లో తరలి వెళ్లారు ఇ సందర్భంగా లిసీపీఐ(ఎంఎల్) మాస్ లైన్ రాష్ట్ర నాయకులు పి రామకృష్ణ మాట్లాడుతు: తెలంగాణ సాయుధా రైతంగా పోరాటాలు జరిగిన నేల పై తన మహాసభ లను జరుపుంటుంది అన్నారు. 11నాడు 10వేల మంది రైతులతో భారీ ర్యాలీ, సాయంత్రం



4గంటలకు భహిరంగసభ ఉంటుంది అన్నారు. 12, 13 నాడు కామ్రేడ్ కర్నాటి యాదగిరి స్మారక హాల్ లో ప్రతినిధుల సభ 300 మంది 16 రాష్ట్రాల నుండి ప్రతినిధులతో ఉంటుంది అన్నరు. మాహాసభల్లో భవశ్యత్ లో చేపట్టబోయే ఉద్యమాల పై చర్చి, చేపట్టవలసిన కర్తవ్యాలను రూపొందించు కోవడం జరుగుతుంది అన్నారు. నూతన జాతీయ కార్యవర్గంను ఎన్నుకోవడం జరుగుతుంది అన్నారు. ఇల్లందు లో జరుగుతున్న జాతీయ మహాసభ లు రైతంగానికి ఒక దశ, దిశ ను అందించ బోతున్నాయి అన్నారు. నూతన ఉత్సాహం తో పనిచేయాలి అని నాయకత్వం కు సూచించారు. ఇల్లందు వెళ్లిన వారిలో సీపీఐ(ఎం ఎల్) మాస్ లైన్ జిల్లా నాయకులు ఆర్ రమేష్, ఏఐయు కె ఎస్ రాష్ట్ర కార్యదర్శి దేవారం, జిల్లా అధ్యక్షుడు ఎస్ సురేష్, జిల్లా ఉపాధ్యక్షులు యూ రాజన్న, ఆకుల గంగారాం, జి నడిపినర్సయ్య, జిల్లా కార్యదర్శి ఆర్ దామోదర్, బి కిషన్, అల్గొట్ సాయిలు, వి బాలయ్య, టి గంగాధర్ తదితరులు ఉన్నారు.


# నిజామాబాద్ నగర పాలక సంస్థ కో ఆప్షన్ సభ్యుల ఎన్నిక ప్రశాంతం

**నిజామాబాద్ రూలర్( ప్రజా జ్యోతి)**మే 11 నిజామాబాద్ రూరల్ నుంచి కల్లెడ అశోక్ కు అవకాశం

కార్పొరేషన్ సమావేశ మందిరంలో కొనసాగిన ఎన్నిక ప్రక్రియ

ఐదుగురు కో ఆప్షన్ సభ్యుల ఎన్నిక

నిజామాబాద్ నగర పాలక సంస్థ కో ఆప్షన్ సభ్యుల ఎన్నిక ప్రక్రియ ప్రశాంతంగా ముగిసింది. సోమవారం నగర పాలక సంస్థ సమావేశ మందిరంలో మేయర్ ఉమారాణి అధ్యక్షతన జరిగిన ప్రత్యేక సమావేశంలో పీసీసీ అధ్యక్షుడు, ఎమ్మెల్సీ మహేష్ కుమార్ గౌడ్ , నిజామాబాద్ రూరల్ నియోజకవర్గ ఎమ్మెల్యే డా.ఆర్.భూపతి రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా మున్సిపల్ కార్పొరేటర్లు ఎమ్మెల్యే, ఎమ్మెల్సీ లు ఐదుగురు సభ్యులను కో ఆప్షన్ సభ్యులుగా ఎన్నిక ద్వారా ఎంపిక చేశారు. కాగా మొత్తం 58 దరఖాస్తులు రాగా అందులో ఐదుగురికి కో ఆప్షన్ సభ్యులుగా అవకాశం దక్కింది. ఇందులో ఇద్దరు ముస్లిం మైనారిటీలు, 1 సిక్కు మైనారిటీగా ఉండగా మరో ఇద్దరు బీసీ జనరల్ కు కేటాయించారు. ఇందులో నిజామాబాద్ రూరల్ నియోజకవర్గం నుంచి బోర్గం (పి)డివిజన్ నంబర్ 5 నుంచి బీసీ జనరల్ విభాగంలో కల్లెడ అశోక్ కు కో ఆప్షన్ సభ్యుని పదవి వరించింది. దీంతో స్థానిక నిజామాబాద్ రూరల్ నియోజవర్గ ఎమ్మెల్యే డా.ఆర్.భూపతి రెడ్డి ఆయనకు హార్దిక శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ మేరకు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో అశోక్ ను శాలువతో సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు. కాంగ్రెస్ పార్టీ అన్ని వర్గాల వారికి అవకాశాలు కల్పిస్తుందని ఈ సందర్భంగా పునరుద్ఘాటించారు. పార్టీలో



కష్టపడ్డ వారికి సముచిత స్థానం ఉంటుందని స్పష్టం చేశారు.

కల్లెడ అశోక్ నేపథ్యం ఇలా..!

నిజామాబాద్ రూరల్ నియోజకవర్గం బోర్గాం (పీ) గ్రామానికి చెందిన కల్లెడ అశోక్ 2002 నుంచి కాంగ్రెస్ పార్టీలో చురుకుగా వ్యవహరిస్తున్నారు. ఈ క్రమంలోనే 2002–2007 మధ్య కాలంలో మేజర్ గ్రామ పంచాయతీగా ఉన్న బోర్గాం (పీ) గ్రామానికి వార్డు మెంబర్ గా, అదేవిధంగా గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడిగా వ్యవహరించడంతో పాటు జిల్లా రజక సంఘం ఐక్యవేదికలో 2012 మధ్య కాలంలో కోశాధికారిగా బాధ్యతలు నిర్వర్తించారు. దీంతో ఆయన సేవలకు గుర్తింపుగా సోమవారం జరిగిన నగర పాలక సంస్థ ప్రత్యేక సమావేశంలో కో ఆప్షన్ సభ్యుల ఎన్నికలో ఆయన్ను నగర పాలక సంస్థ కో ఆప్షన్ సభ్యుడిగా ఎన్నుకున్నారు. దీంతో ఆయనకు కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పలువురు శుభాకాంక్షలు తెలియజేశారు.

## ఇందిరమ్మ ఇల్లు గృహప్రవేశంలో పాల్గొన్న డిసిసి ప్రధాన కార్యదర్శి వెల్మ భాస్కర్ రెడ్డి

**సిరికొండ( ప్రజా జ్యోతి )**మే 11 ఈ రోజు సిరికొండ మండలంలోని సిరికొండ మహిపాల్ తండాలో సిరికొండ బంజారా కమిటీ అధ్యక్షులు బాదావత్ రూప్ సింగ్ గారి తమ్ముడు బాదావత్ జేతులాల్ గారి నూతన ఇందిరమ్మ ఇల్లు గృహప్రవేశం కార్యక్రమం ఘనంగా నిర్వహించబడింది. ఈ శుభ కార్యక్రమానికి డిసిసి ప్రధాన కార్యదర్శి వెల్మ భాస్కర్ రెడ్డి గారు ముఖ్య అతిథిగా హాజరై కుటుంబ సభ్యులకు శుభాకాంక్షలు తెలిపారు.

ఈ కార్యక్రమంలో సిరికొండ ఉప సర్పంచ్ గ్రామ శోభన్, గడ్కోల్ ఉపసర్పంచ్ సంపత్ రెడ్డి, సిరికొండ మెట్టుమరి తండా సర్పంచ్ కే. తిరుపతి, గడ్డమీద సర్పంచ్ కే. రామ్ సింగ్, సర్పంచ్ తండా సర్పంచ్ మాలవత్ శోభ జీవన్ నాయక్, వర్జన్ తండా సర్పంచ్ మోజీరం, ముషీర్ నగర్ ఉప సర్పంచ్ ధోని మోహన్, గంగారెడి,పాప గంగారెడి,భానుచందర్ రెడ్డి, జై భాస్కర్, నవీన్, భాసంత్, జగదంబ తండా సర్పంచ్ రవి నాయక్ గారు మరియు పలువురు కార్యకర్తలు పాల్గొన్నారు.



## పీఎం శ్రీ తెలంగాణ మోడల్ స్కూల్ మరియు జూనియర్ కళాశాలలో వేసవి శిక్షణ శిబిరం ప్రారంభోత్సవం





**సిరికొండ ( ప్రజా జ్యోతి )మే 11** సిరికొండ మండల కేంద్రంలో పీఎం శ్రీ తెలంగాణ మోడల్ స్కూల్ జూనియర్స్ కళాశాల నందు తెలంగాణ ప్రభుత్వం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న సమ్మర్ క్యాంప్ ఘనంగా ప్రారంభించారు కార్యక్రమానికి ఎమ్మార్వో రవీందర్రావు, ఎంపీడీవో కే మనోహర్ రెడ్డి, ఎంఈఓ రాములు, సర్పంచ్ సాయిచరణ్ అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్పర్సన్ కాంతమ్మ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు ఎమ్మార్వో రవీందర్ రావు గారు ఇతర ప్రముఖులతో కలిసి సమ్మర్ కాపును ప్రారంభించారు అనంతరం సర్పంచ్ సాయి శరన్ మరియు అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్ పర్సన్ శ్రీమతి కాంతమ్మ టేబుల్ టెన్నిస్ గేమ్ హాల్లో ప్రారంభించారు పాఠశాల ప్రిన్సిపల్ రాజేష్ రెడ్డి మాట్లాడుతూ సమ్మర్ క్యాంప్ లో ఏర్పాటుచేసిన సదుపాయాలను వివరించారు విద్యార్థుల నైపుణ్య అభివృద్ధి కోసం ఒక ఫిజికల్ డైరెక్టర్, ఒక కంప్యూటర్ ఇన్‌స్ట్రక్టర్, ఒక స్పోకెన్ ఇంగ్లీష్ టీచర్ మరియు ఒక సైన్స్ టీచర్ ను ప్రత్యేకంగా నియమించినట్లు తెలిపారు ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు విద్యార్థులు మరియు తల్లిదండ్రులు పాల్గొన్నారు

## సిరికొండ ఎల్ ఎన్ ఆర్ గార్డెన్స్ లో కాంగ్రెస్ నాయకుని కుమారుడి వివాహానికి హాజరైన ఎమ్మెల్యే భూపతిరెడ్డి



**సిరికొండ( ప్రజా జ్యోతి )మే 11** సిరికొండ మండలంలోని పెదవాల్గోడు గ్రామానికి చెందిన మండల కిషన్ కేత్ అధ్యక్షుడు గాదారి నర్సారెడ్డి కుమారుడు వివాహానికి స్థానిక ఎల్ ఎన్ ఆర్ గార్డెన్ లో నిర్వహించగా నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే డాక్టర్.ఆర్. భూపతిరెడ్డి హాజరయ్యా రు ఈ సందర్భంగా నూతన వధూవరులను ఆశీర్వదించారు. వీరి వైవాహిక జీవితం ఆనందంగా సాగాలని ఆకాంక్షించారు ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే వెంట మాజీ ఐడీసీఎం ఎస్ చైర్మన్ మున్సిపల్ సాయి రెడ్డి, డిసిసి ప్రధాన కార్యదర్శిలు వెల్మ భాస్కర్ రెడ్డి, గొల్ల ఎర్రన్న, మండల అధ్యక్షుడు బాకారం రవి, ఉమ్మాజీ నరేష్, దేగం సాయన్న మండలంలోని సర్పంచులు,ఉప సర్పంచ్లు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు నాయకులు పాల్గొన్నారు

## బోధన్ నూతన ఆర్టీవో గా బాధ్యతల స్వీకరణ. ఎం విజయ కుమారి..



**ప్రజాజ్యోతి బోధన్.మే 11..**నిజాంబాద్ జిల్లా బోధన్ పట్టణంలో బోధన్ డివిజన్ నూతన రెవిన్యూ డివిజనల్ ఆఫీసర్ డిప్యూటీ కలెక్టర్ ఎం విజయ కుమారి సోమవారం ఉదయం బాధ్యతలు స్వీకరించారు గతంలో ఇక్కడ సబ్ కలెక్టర్ గా పని చేసిన వికాస్ మహా ఐఏఎస్ ఏప్రిల్ 25న. పదోన్నతి పై బదిలీ కావడంతో నిజాంబాద్ ఆర్టీవో కే రాజేంద్ర కుమార్ ఇన్చార్జి బాధ్యతలు నిర్వహించారు విజయ కుమారి పూర్తిస్థాయిలో బాధ్యతలను స్వీకరించారు గతంలో హైదరాబాద్ మెట్రో వాటర్ సప్లై అండ్ సిహెచ్ బోర్డ్ హెచ్ఎం డబ్ల్యు ఎస్ ఎస్ బి లో కీలక విధులు నిర్వహించిన ఆమె ఇప్పుడు బోధనా ఆర్టీవో గా తన సేవలను అందించనున్నారు.

## ట్రాన్స్పోర్ట్ కు ఇబ్బంది కలగకుండా రైస్ మిల్లర్లతో మాట్లాడిన ఎమ్మార్వో



**ఇందల్వాయి, ( ప్రజా జ్యోతి ) మే.** 11 ఇందల్వాయి మండల కేంద్రంలోని ఎమ్మార్వో బాలయ్య తనిఖీ చేసిన పాడి సెంటర్లలో కనీస సౌకర్యాలు లేక రైతులు ఇబ్బందులు పడుతున్నారు వెంటనే సౌకర్యాలు ఏర్పాటు చేయాలని ఎమ్మార్వో బాలయ్య అధికారులను ఆదేశించారు. వరి ధాన్యాన్ని ఎప్పటికప్పుడు రైస్ మిల్లులకు పంపించే విధంగా చొరవ తీసుకోవాలని ఎమ్మార్వో బాలయ్య అన్నారు. ట్రాన్స్పోర్ట్ కు ఇబ్బంది కలగకుండా రైస్ మిల్ యజమాలతో మాట్లాడాలని ఎమ్మార్వో బాలయ్య అన్నారు ఆయన ఈరోజు మేఘ్య నాయక్ తండ స్టేషన్ తండ. సిర్నాపల్లి నల్లవెల్లి జీకే తండా తిరుమన్ పల్లి. గన్నారం తాండ. ఇందల్వాయి గ్రామపంచాయతీ పరిధిలోని పాడి సెంటర్లను సందర్శించారు ఎక్కడైనా సౌకర్యాలు అందని యెడల మాకు చెప్తే మేము దాన్ని వెంటనే పరిష్కరిస్తామని ఎమ్మార్వో బాలయ్య అన్నారు

## బోధన్ ప్రగతిపై ఎమ్మెల్యే సమీక్ష సమావేశం...

**ప్రజా జ్యోతి బోధన్. మే. 11.** బోధన్ ఆర్టీవో కార్యాలయంలో రాష్ట్ర ప్రభుత్వ సలహాదారుడు ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి మున్సిపల్ వ్యవసాయ సాగునీటి విమర్శించారు నూతన ఆర్టీవో ఎం విజయ కుమారి బాధ్యతలు స్వీకరించి ఎమ్మెల్యేను కలిశారు కార్యక్రమంలో తాసిల్దార్ విట్టల్ మున్సిపల్ కమిషనర్ కృష్ణ జాదవ్ ప్రజా ప్రతినిధులు కాంగ్రెస్ పార్టీ ఫ్లోర్ లీడర్ శరత్ రెడ్డి ఇతర అధికారులు ఆయన ఆయన వెంట ఉన్నారు



## తిప్పారంలో ఘనంగా ఇందిరమ్మ ఇంటి గృహ ప్రవేశం

పాల్గొన్న ఎంపీడీవో, తహసీల్దార్, ప్రజాప్రతినిధులు



**గాంధారి, మే 11 (ప్రజాజ్యోతి)** గాంధారి మండలంలోని తిప్పారం గ్రామంలో సోమవారం నూతనంగా నిర్మించిన ఇందిరమ్మ ఇంటి గృహ ప్రవేశ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. గ్రామానికి చెందిన లబ్ధిదారులు నామాల సాయవ్వ మల్లయ్య దంపతులు తమ నూతన గృహ ప్రవేశాన్ని బంధుమిత్రులు, గ్రామస్థుల సమక్షంలో ఆనందోత్సాహాల మధ్య నిర్వహించుకున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరైన మండల అధికారులు, ప్రజాప్రతినిధులు లబ్ధిదారులకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఎంపీడీవో రాజేశ్వర్ మాట్లాడుతూ.. ప్రభుత్వం పేదల సొంతింటి కలను సాకారం చేసే దిశగా కృషి చేస్తోందని తెలిపారు. ఇందిరమ్మ ఇళ్ల పథకం ద్వారా అర్హులైన కుటుంబాలకు శాశ్వత నివాసం కల్పిస్తున్నట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ రేణుక చౌహాన్, స్థానిక సర్పంచ్ సోలంకి ప్రమోద్--మాధవరావు, ఏఎంసీ చైర్మన్ బండారి పరమేశ్వర్, కాంగ్రెస్ మండల అధ్యక్షులు శ్రీనివాస్,మండల సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షుడు బీస గణేష్, కాంగ్రెస్ నాయకులు తూర్పు రాజు,నాగ్లూర్ సర్పంచ్ సంతోష్, ఉప సర్పంచ్ శ్రవణ్, వార్డు సభ్యులు, పంచాయతీ సెక్రటరీ అరుణ్ కుమార్, గ్రామస్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. తమకు ప్రభుత్వం ద్వారా సొంత ఇల్లు సమకూరడం పట్ల లబ్ధిదారులు ఎమ్మెల్యే మదన్ మోహన్ కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

## విద్యుత్ షాక్ తో వ్యక్తికి గాయాలు



**నాగిరెడ్డిపేట్,మే11(ప్రజాజ్యోతి);** ప్రమాదవశాత్తు విద్యుత్ షాక్ తో ఓ వ్యక్తి గాయపడ్డ సంఘటన నాగిరెడ్డిపేట్ మండలంలోని ధర్మారెడ్డి గ్రామంలో చోటుచేసుకుంది.స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం ధర్మారెడ్డి గ్రామానికి చెందిన జోడు రమేష్ వ్యవసాయంతో పాటు గ్రామంలో చిన్న చిన్న విద్యుత్ మరమ్మతు పనులు చేస్తూ జీవనం సాగించేవాడు కాగా ధర్మారెడ్డి గ్రామా శివారులో గల ఓ రైతు పొలంలో విద్యుత్ స్థంభం వద్ద వైరు పోవడంతో మరమ్మతు చేసేందుకు విద్యుత్ అధికారులకు ఎల్ సి ఇవ్వమని కోరగా, ఎల్ సి ఇచ్చేలోపే రమేష్ విద్యుత్ స్థంభం ఎక్కి మరమ్మతులు చేసేందుకు ప్రయత్నించగా విద్యుత్ షాక్ కు గురికావడంతో ప్రక్కనే ఉన్న రైతు కర్రతో విద్యుత్ తీగలను కొట్టడంతో తీగలు తెగి విద్యుత్ ఆగిపోవడంతో రమేష్ కు పెను ప్రమాదం తప్పిందని,తీవ్రంగా గాయపడ్డ రమేష్ ను అంబులెన్సు సహాయంతో ఎల్లారెడ్డిలోని ప్రభుత్వ ఆసుపత్రికి చికిత్స అందిస్తున్నట్లు స్థానికులు తెలిపారు.

## ఘనంగా 'విద్యా వారోత్సవాలు'భవిత కేంద్రం, సమ్మర్ క్యాంప్ ప్రారంభం

**కామారెడ్డి ప్రతినిధి మే 11. (ప్రజాజ్యోతి)** విద్యార్థుల విద్యా, సృజనాత్మక మరియు సామాజిక అభివృద్ధిని కాంక్షిస్తూ నిర్వహిస్తున్న "విద్యా వారోత్సవాలు" కార్యక్రమం కామారెడ్డిలో వైభవంగా జరిగింది. ముఖ్య అతిథిగా మున్సిపల్ చైర్‌పర్సన్.... ఈ కార్యక్రమానికి కామారెడ్డి మున్సిపల్ చైర్‌పర్సన్ ఇప్ప ఉమారాణి–శ్రీనివాస్ ముఖ్య అతిథిగా హాజరై, నూతనంగా నిర్మించిన 'భవిత కేంద్ర భవనాన్ని' రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ.. విద్యార్థుల ఉజ్వల భవిష్యత్తుకు విద్యే పునాది అని పేర్కొన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో మెరుగైన వసతులు కల్పించడం వల్ల విద్యార్థులకు ఎంతో ప్రయోజనం చేకూరుతుందని ఆనందం వ్యక్తం చేశారు. పర్యావరణ పరిరక్షణ – నైపుణ్యాభివృద్ధి పర్యావరణ హితమే లక్ష్యంగా పాఠశాల ఆవరణలో ఏర్పాటు చేసిన ఇంకుడు గుంతను ఆమె ప్రారంభించారు. వర్షపు నీటిని సంరక్షించాల్సిన బాధ్యత అందరిపై ఉందని గుర్తుచేశారు. ఆ తర్వాత, విద్యార్థుల్లో దాగి ఉన్న సృజనాత్మకతను వెలికితీసేందుకు ఏర్పాటు చేసిన సమ్మర్ క్యాంప్‌ను ప్రారంభించి, విద్యార్థులు సెలవుల్లో ఇటువంటి శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు. పాల్గొన్న ప్రముఖులు ఈ వేడుకలో స్థానిక కౌన్సిలర్లు వీరితో పాటు పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు మరియు స్థానిక ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు కార్యక్రమం అత్యంత ఉత్సాహభరిత వాతావరణంలో సాగింది.

# రేవంత్‌రెడ్డి పాలనలో సాగు దండగ..

-మొదటిపేజీ తరువాయి

వరకు కోతలు పెడుతున్నారని మండిపడ్డారు.

**ఇసుక దందాపైనే ఎక్కువ శ్రద్ధ**

కాంగ్రెస్ నాయకులకు రైతు సమస్యల కంటే ఇసుక దందాలపైనే ఎక్కువ శ్రద్ధ చూపుతున్నారని ప్రశాంత్‌రెడ్డి ధ్వజమెత్తారు. ఇసుక కోసం ట్రాక్టర్లు పంపించడం కాదు, వడ్ల కోసం లారీలు పంపించే ఏర్పాటు చేసి రైతుల సమస్యల తీర్చాలని అధికార పార్టీ నేతలకు హితవు పలికారు. కలెక్టర్, పౌరసరాఫరాల మంత్రి ఉత్తమ్‌కుమార్ రెడ్డి ఫోన్లు ఎత్తడం లేదని, ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఢిల్లీ పర్యటనలతోనే బిజీగా ఉన్నారని ఎద్దేవా చేశారు. జిల్లాలో ప్రతి రైతుకూ రూ.2 లక్షల రుణమాఫీ పూర్తయిందని రైతులే చెబితే తాను రాజకీయాల నుంచి తప్పుకుంటానని కాంగ్రెస్ నాయకులకు సవాల్ విసిరారు. కేసీఆర్ హయాంలో యూరియా సులభంగా లభించేదని, ఇప్పుడు యాప్ విధానంతో రైతులను ఇబ్బందులు పెడుతున్నారన్నారు. యాప్ విధానాన్ని వెంటనే రద్దు చేసి యూరియాను అన్ని సొసైటీల్లో అందుబాటులో ఉంచాలని డిమాండ్ చేశారు.

**రైతుల బాధలు పట్టని నేతలు..**

బాల్కొండ నియోజకవర్గంలో రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నా కాంగ్రెస్ నాయకులకు పట్టడం లేదని ఎమ్మెల్యే విమర్శించారు. నియోజకవర్గంలో ముగ్గురు కార్పొరేషన్ చైర్మన్లు, ఒక ఇన్‌చార్జి ఉండి కూడా రైతుల సమస్యలపై ఎందుకు స్పందించడం లేదని ప్రశ్నించారు. పీసీసీ చీఫ్ మహేశ్‌కుమార్‌గౌడ్‌కు రుణమాఫీ విషయంలో చాలెంజ్ చేశానని, దానికి ప్రతిగా కార్పొరేషన్ చైర్మన్ మానాల మోహన్‌రెడ్డి చర్చకు ఎక్కడకు రావాలి అంటూ సవాల్ విసురుతున్నారని తెలిపారు.

ప్రభుత్వంలో ఉన్న వారు రాజకీయ సవాళ్లు విసరడం మానేసి, రైతుల కష్టాలను తీర్చాలని సూచించారు. మీ స్వగ్రామమైన మానాలకు ఒక్క లారీ రాక రైతుల దగ్గర నుంచి ఒక్క సంచి వడ్లు కొనలేకపోయారని, అలాంటప్పుడు ఇక్కడికి వచ్చి చాలెంజ్‌లు చేయడం హాస్యాస్పదమని అన్నారు. ఇక్కడి కాంగ్రెస్ ఇన్‌చార్జికి ఇసుక లారీలు దొరుకుతున్నాయని, కానీ రైతుల వడ్లు తరలించేందుకు మాత్రం లారీలు దొరకడం లేదని ఎద్దేవా చేశారు. బీఆర్ఎస్ పార్టీ వివిధ మండలాల అధ్యక్షులు శేఖర్‌రెడ్డి, కల్లెడ ఏలియా, రేగుంట దేవేందర్, ప్రవీణ్‌రెడ్డి, రైతు నేతలు, బీఆర్ఎస్ కార్యకర్తలు పాల్గొన్నారు.

## పేద ప్రజలకు మూడు వేల ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేశామని రాష్ట్ర ప్రభుత్వ సలాదారుడు...



**ప్రజా జ్యోతి బోధన్ మే.** 11. నిజామాబాద్ జిల్లా బోధన్ పట్టణంలోని ఈరోజు రాష్ట్ర ప్రభుత్వ సలహాదారులు సుదర్శన్ రెడ్డి ఆర్టీవో కార్యాలయం వచ్చి కొత్తగా వచ్చిన ఆర్టీవో విజయ కుమారి బాధ్యతలు తీసుకున్న అనంతరం సుదర్శన్ రెడ్డి మాట్లాడుతూ బోధనలు దాదాపు ఇప్పటివరకు 3000. ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేశామని ఇంకా ఎవరైనా ఇల్లు కట్టుకుంటూ ఉంటే వారు కూడా దరఖాస్తు చేసుకోవచ్చని అలాగే మొరం ఇల్లు కట్టుకునే వారికి లోకల్ లో అయితే ట్రాక్టర్ల ద్వారా ఇసుక మొరం పనులు చాలా త్వరగా పూర్తి చేయాలని నవపేట్ పోతంగల్ దూర ప్రాంతాల వారికి టిప్పర్ల ద్వారా మొరం సారపర చేయాలని ఇందిరమ్మ ఇండ్లు కట్టుకునే వారికి ఎవరికీ ఇబ్బంది పెట్టకూడదని ఒక టన్నుకు 50 రూపాయలు చెల్లించి మొరం తీసుకువెళ్లాలని ఆయన అన్నారు అలాగే డబుల్ బెడ్ రూమ్ లు మొత్తం 318. చాలా గరీబ్ ఉన్నవారికి చిట్టి ల. డ్రా ద్వారా తీసి ఎవరి పేరు చిట్టి డ్రాలో వెళ్తుందో వారికి డబుల్ బెడ్ రూమ్ లు ఇవ్వటం జరుగుతుందని అలాగే త్రాగునీటి సమస్య లేకుండా చూడాలని ప్లాంటేషన్ డిపార్ట్మెంట్ ఇరిగేషన్ వారు ఎప్పటికప్పుడు నీటి సరఫరా విషయంలో అందరూ కలిసికట్టుగా పనిచేయాలని. అలాగే ప్రతి ఒక్క సరిగ్గా పని చేయాలని ఆయన అన్నారు

## జనాభా లెక్కల గృహాలను మ్యాపింగ్ చేస్తున్న సిబ్బంది



**సిరికొండ ( ప్రజా జ్యోతి )మే 11** సిరికొండ మండలం గడ్కోల్ గ్రామంలో రాష్ట్రవ్యాప్తంగా జరుగుతున్న తొలి విడత జనాభా లెక్కల సేకరణ గృహాల జాబితా మరియు గృహ గణన నిర్వహిస్తున్నట్లు ఎన్యూమరేటర్లు మజర్, దిలీప్ మాట్లాడుతూ గృహాల జాబితా తయారుతో జనగణన చేయడానికి తొందరగా వీలవుతుందని జన గణన చేసే సిబ్బందికి ప్రజలు వారికి పూర్తి సహకారం అందించాలి ఈ కార్యక్రమంలో గ్రామ ఉపసర్పంచ్ సంపత్ రెడ్డి హనీష్ పాల్గొన్నారు

## బండి సంజయ్ కుమారుడిని వెంటనే అరెస్టు చేయాలి.

-బిఆర్ఎస్ నాయకులు డిమాండ్



**నాగిరెడ్డిపేట్,మే11(ప్రజాజ్యోతి):** మైనర్ బాలికను కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమారుడు బండి భగీరథ మానసికంగా, లైంగికంగా వేధింపులకు గురిచేయడం దుర్మార్గమని నాగిరెడ్డిపేట్ బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు గుర్రాల సిద్దయ్య పేర్కొన్నారు. సోమవారం మండల కేంద్రంలోని రాంప్రతాప్ థియటర్ లో బీఆర్ఎస్ నాయకులతో కలిసి విలేకరుల సమావేశం నిర్వహించారు.ఆయన మాట్లాడుతూ బండి సంజయ్ కుమారుడిపై ఫోక్సో కేసు నమోదైనా భగీరథను ఇప్పటివరకు అరెస్టు చేయకపోవడం పోలీసుల నిర్లక్ష్యానికి నిదర్శనం అని,చట్టం అందరికీ ఒకేలా ఉండాలని సామాన్యుడికి ఒకలా,కేంద్ర మంత్రి కుమారుడికి మరోలా చట్టం ఉంటుందా అని హేళన చేశారు.బండి సంజయ్ కొడుకు పై నమోదైన కేసును బీజేపీ నాయకులు తప్పుదోవ పట్టిస్తున్నారని, కాంగ్రెస్, బిజెపి పార్టీలు కుమ్మక్కై బండి సంజయ్ కొడుకును అరెస్టు చేయడం లేదని,ఇప్పటికైనా ప్రభుత్వం, పోలీసులు, ఉన్నతాధికారులు స్పందించి బండి సంజయ్ కుమారుడిని ఫోక్సో కేసులో వెంటనే అరెస్టు చేయాలని డిమాండ్ చేశారు.బండి సంజయ్ నైతిక బాధ్యత వహించి వెంటనే తన పదవికి రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో సర్పంచులు వంశీకృష్ణ గౌడ్,బాల్య నాయక్,నాయకులు దుర్గారెడ్డి,సాయిబాబా,హన్మంత్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ప్రజావాణి లో 111 దరఖాస్తులు



**కామారెడ్డి ప్రతినిధి మే 11. (ప్రజాజ్యోతి)** ప్రతీ సోమవారం నిర్వహిస్తున్న ప్రజావాణి సందర్బంగా కలెక్టరేట్ లో జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్, అదనపు కలెక్టర్ విక్టర్ అర్జీదారుల నుండి అర్జీలను స్వీకరించి తక్షణమే పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు.

ఈ సందర్బంగా ప్రజావాణిలో వివిధ మండలాల నుండి వచ్చిన దరఖాస్తులు ఇందిరమ్మ ఇళ్ల మంజూరు, విద్యుత్, భూ సమస్యలు, మహిళా సమైక్య భవనం ఏర్పాటు, పరిశీలించి రాజాంపేట మండలం ఆర్గొండ గ్రామానికి చెందిన బంటు శ్యామయ్య తనకు రేకుల షెడ్డు, బర్రెల కొట్టం నిర్మించుకునేందుకు ఆర్థిక సహాయం అందించాలని, తదితర అర్జీలను పరిశీలించి ప్రజల సమస్యలను సత్వరమే పరిష్కరించడం జిల్లా యంత్రాంగం ప్రధాన లక్ష్యమని తెలిపారు. అనంతరం పెండింగ్ ఉన్న దరఖాస్తులను వెంటనే పరుష్కరించాలని, తహసీల్దార్ లు ఆయా మండలాలకు సంబందించిన దరఖాస్తులను పరిశీలించి అర్జీదారుని సమస్యలకు పరిష్కారం చూపాలని తెలిపారు. ప్రజావాణి లో ఆర్డీవో, ఎన్ వి గిరి, సీఈఓ చందర్, జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## బ్యాంకు ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలి: ఎన్‌పీఎస్ ఉద్యోగుల డిమాండ్




**నిజామాబాద్ ప్రజాజ్యోతి మే 11**దపదవీ విరమణ చేసిన ఉద్యోగులు, రిటైర్మెంట్ ఉద్యోగులు, కేంద్ర ఆల్ ఇండియా బ్యాంక్ ఆఫ్ ఇండియన్స్ ఫోరమ్ ఆధ్వర్యంలో సోమవారం నిరసన చేపట్టారు. జిల్లకేంద్రంలోని ప్రగతి భవన్ ఎస్బిఐ బ్యాంకు ముందర ఉద్యోగులు పోరుబాట పట్టారు. ఈ సందర్భంగా బ్యాంకు ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం తక్షణ చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. యాజమాన్యాలు అనుసరిస్తున్న విధానాల కారణంగా ఉద్యోగులపై తీవ్ర ప్రభావం పడుతోందని, ఉద్యోగ భద్రత, వేతనాలు, పదవీ విరమణ ప్రయోజనాల విషయంలో అన్యాయం జరుగుతోందని ఆవేదన వ్యక్తం చేశారు. ముఖ్యంగా పాత పెన్షన్ విధానం అమలు చేయాలని, నూతన పెన్షన్ విధానాన్ని (ఎన్‌పీఎస్) రద్దు చేసి ఉద్యోగులకు భద్రత కల్పించాలని కోరారు.బ్యాంకుల్లో పెరుగుతున్న పనిభారం, సిబ్బంది కొరత కారణంగా ఉద్యోగులు తీవ్ర ఒత్తిడికి గురవుతున్నారని నాయకులు తెలిపారు. కార్పొరేట్ రుణాల వసూళ్లలో బ్యాంకులు కఠిన చర్యలు తీసుకోకపోవడం వల్ల సాధారణ ఉద్యోగులపై భారం పడుతోందని పేర్కొన్నారు. రిటైర్డ్ ఉద్యోగులకు మెరుగైన వైద్య సదుపాయాలు కల్పించాలని, పెన్షనర్లకు ఆరోగ్య భద్రత కలిగించేలా ప్రత్యేక చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఎన్‌పీఎస్ విధానం వల్ల ఉద్యోగులకు భవిష్యత్తులో పెన్షన్‌పై స్పష్టత లేకుండా పోతోందని, ప్రభుత్వ రంగ బ్యాంకు ఉద్యోగులు తీవ్ర ఆందోళనలో ఉన్నారని అన్నారు. బ్యాంకు ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి కేంద్ర ప్రభుత్వం, ఫైనాన్స్ మంత్రిత్వ శాఖ, పీఎఫ్ఆర్‌డీఏ తక్షణ చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. బ్యాంకింగ్ రంగాన్ని బలోపేతం చేయడంతో పాటు ఉద్యోగుల హక్కులను పరిరక్షించే విధానాలు అమలు చేయాలని కోరారు. ఈ సమావేశంలో పలువురు ఉద్యోగ సంఘాల నాయకులు మాట్లాడుతూ బ్యాంకు ఉద్యోగులపై కేంద్ర ప్రభుత్వం తీసుకొస్తున్న విధానాలు కార్మిక వ్యతిరేకంగా ఉన్నాయని విమర్శించారు. బ్యాంకుల ప్రైవేటీకరణ నిర్ణయాలను వెనక్కి తీసుకోవాలని, ప్రజా రంగ బ్యాంకులను కాపాడాలని పిలుపునిచ్చారు. నిరసనలో సంఘం నాయకులు కామ్రేడ్ రమేష్, గురునాథ్, శ్రీనివాస్, సునంద, ప్రమోద్, సుధాకర్, సుప్రీం, వివిధ ఉద్యోగ సంఘాల ప్రతినిధులు, రిటైర్డ్ ఉద్యోగులు పాల్గొన్నారు.

## విద్యార్థులు సమ్మర్ క్యాంప్‌లను సద్వినియోగం చేసుకోవాలి బాల్కొండ సర్పంచ్ రాజేష్





**ప్రజా జ్యోతి, బాల్కొండ మే 11** విద్యార్థులు సమ్మర్ క్యాంపు లను సద్వినియోగం చేసుకోవాలి వేసవి సెలవుల్లో విజ్ఞానంతో పాటు వినోదాన్ని పొందుతూ పాఠ్య పాఠ్యేతర అంశాలను నేర్చుకునే అవకాశం సమ్మర్ క్యాంప్‌ల ద్వారా లభిస్తుందని, ఈ అవకాశాన్ని ప్రతీ విద్యార్థి సద్వినియోగం చేసుకోవాలని బాల్కొండ గ్రామ సర్పంచ్ గాండ్ల రాజేష్ అన్నారు. బాల్కొండ పిఎంసి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సోమవారం సమ్మర్ క్యాంప్‌ను ఆయన ప్రారంభించారు.ఈ క్యాంప్‌లో యోగ,ప్రాణాయామం ,మెడిటేషన్ , స్పోకెన్ ఇంగ్లీష్, , శాస్త్రీయ నృత్యం, , కంప్యూటర్, ఇండోర్ గేమ్స్ అయినటువంటి చదరంగం మొదలైన అంశాలు ఈ సమ్మర్ క్యాంప్‌లో శిక్షణ ఇవ్వనున్నారని . ఈ సందర్భంగా మండల అభివృద్ధి అధికారి విజయభాస్కర్ రెడ్డి మాట్లాడుతూ ప్రతి ఒక విద్యార్థి ఈ శిక్షణలో పాల్గొనే అవకాశాన్ని వినియోగించుకోవాలన్నారు. ఇక్కడ నేర్చుకున్న వివిధ అం శాలు జీవితంలో ఎదగడానికి ఉపకరిస్తాయన్నారు. ఈ సందర్భంగా మండల విద్యాశాఖ అధికారి బట్టు రాజేశ్వర్ మాట్లాడుతూ ఈ క్యాంప్ పది హేను రోజులపాటు సక్రమంగా కొనసాగుతుందని ఇంకా ఆసక్తిగా ఉన్న విద్యార్థులు ఇందులో చేరాల్సిందిగా తల్లిదండ్రులకు విజ్ఞప్తి చేశారు . ఈ కార్యక్రమంలో, చిట్టాపూర్ సర్పంచ్ సట్ల ప్రవీణ్, కిషన్ నగర్ కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయురాలు కృష్ణవేణి, చిట్టాపూర్ గజిటెడ్ ప్రధానోపాధ్యాయులు కుబీర్ శ్రీనివాస్, సిఆర్పి ప్రభాకర్, సుమలత, ఎం ఐ ఎస్ సుమన్, కంప్యూటర్ ఆపరేటర్ సద్గుణ , విద్యార్థినులు తదితరులు పాల్గొన్నారు.

## మార్కండేయ మందిరానికి పున నిర్మాణానికి భూమి పూజ చేసిన పద్మశాలి కుల బాంధవులు



**ప్రజా జ్యోతి,బాల్కొండ మే 11** మార్కండేయ మందిరం లో గుడి పున : నిర్మాణానికి భూమీ పూజ చేసి యజ్ఞం, అన్నదానం చేయడం జరిగింది.గణేష్ జోషి మహారాజ్ గారి ఆధ్వర్యం లో పద్మశాలిలు భక్తి శ్రద్దలతో నిర్వహించారు. త్వరలో గుడి నిర్మాణం ప్రారంభవుతుంది దాతలు ముందు కీ వచ్చి గుడి నిర్మాణానికి సహకరించాలని బాల్కొండ పద్మశాలి సంగం అధ్యక్షులు అందె వేంకటగిరి తెలపడం జరిగింది.ఈ కార్యక్రమంలో భాగంగా బాల్కొండ హిందూ బంధువులు,పద్మశాలీలు కుల బాంధవులు పాల్గొన్నారు.

## లారీ ఢీ ట్రాక్టర్ బోల్తా డ్రైవర్ మృతి



**ఇందల్వాయి ( ప్రజా జ్యోతి ) మే. 11** ఇందల్వాయి జాతీయ రహదారిపై మండలంలోని గన్నారం శివారులో చంద్రాయన్ పల్లి గ్రామానికి చెందిన గణపురం రాములు సుమారు 45 సంవత్సరాల వ్యక్తి ట్రాక్టర్ తీసుకొని ఇందల్వాయి వస్తుండగా వెనకనుంచి వచ్చిన లారీ ఢీకొనడంతో బోల్తా పడి గణపురం రాములు ఆసుపత్రికి తరలిస్తుండగా మార్గమధ్యంలో మృతి చెందినట్లు ఇందల్వాయి ఎస్సై సందీప్ తెలిపారు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు

# పేదోడి సొంత ఇంటి కల నెరవేరడం కాంగ్రెస్ ప్రభుత్వంతోనే సాధ్యం.

## కాంగ్రెస్ పార్టీ మండలధ్యక్షుడు. మోబిన్ ఖాన్.



**రెంజల్, మే 11(ప్రజాజ్యోతి ):** రెంజల్ మండలంలోని తాడ్ బిలోలి గ్రామంలో ప్రభుత్వ ముఖ్య సలహాదారు, మాజీ మంత్రి, బోధన్ ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి ఆశీస్సులతో నూతనంగా ఇందిరమ్మ ఇల్లు నిర్మాణం చేపట్టినటువంటి లబ్ధిదారుల సొంత ఇంటి కల నెరవేర్చుకున్న పోశెట్టి,సాకలి అశోక్, నూతన గృహాలను ప్రభుత్వ ముఖ్య సలహాదారులు, మాజీ మంత్రి, బోధన్ ఎమ్మెల్యే పొద్దుటూరి సుదర్శన్ రెడ్డి ఆదేశాల మేరకు కాంగ్రెస్ పార్టీ మండలధ్యక్షులు మోబిన్ ఖాన్ ఆధ్వర్యంలో ఘనంగా నూతన గృహాలను ప్రారంభించి. బోధన్ ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి చిత్రపటాన్ని బహుకరించారు. ఈ సందర్భంగా మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మోబిన్ ఖాన్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజల పక్షాన పని చేస్తూ అందరికీ సమన్వయంగా సంక్షేమ పథకాలు అందిస్తూ రాష్ట్ర న్ని అభివృద్ధి పదములో నడిపిస్తున్న ఏకైక ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వం అని గుర్తు చేశారు. ప్రభుత్వ ముఖ్య స్థలాదారులు, మాజీ మంత్రి, బోధన్ ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి ఆశీస్సులతో తాడ్ బిలోలి గ్రామానికి 56 ఇందిరమ్మ ఇల్లు మంజూరు పత్రాలు పంపిణీ కార్యక్రమం చేపట్టి అందులో భాగంగా కొంతమంది లబ్ధిదారులు నూతన గృహప్రవేశాలు చేసారని అని గుర్తు చేశారు. ఇందిరమ్మ ఇల్లు నిర్మాణం చేపట్టుకునే నిరుపేద కుటుంబాల లబ్ధిదారులు నిరుస్తా పడకుండా విడతల వారీగా అందరికీ ఇందిరమ్మ ఇల్లు అందే విధంగా చర్యలు చేపట్టడం జరుగుతుందని తెలియజేసారు. ఇందిరమ్మ ఇల్లు నిర్మాణం చేపట్టుకునే లబ్ధిదారులు నాణ్యత కూడిన పనులతో చేపట్టాలని సూచించారు. కార్యక్రమంలో ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం, మండల కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షులు గుజ్జుల సాయి రెడ్డి, గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు యోగేష్ పటేల్, స్థానిక గ్రామ ఉప సర్పంచ్ అబ్దుల్ కుద్దూస్,మాజీ ఎంపిటిసి నరసయ్య, బోగిడి రవి, సగ్గు వెంకటి, ఆసాని వేణు, శ్రీనివాస్, రవీందర్ గౌడ్, సురేష్ పటేల్, సద్దాం,తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులు సమ్మర్ క్యాంప్‌లను సద్వినియోగం చేసుకోవాలి ఎంఈవో.

రెంజల్, మే 11(ప్రజాజ్యోతి ): విద్యార్థులు సమ్మర్ క్యాంపు లను సద్వినియోగం చేసుకోవాలి వేసవి సెలవుల్లో విజ్ఞానంతో పాటు వినోదాన్ని పొందుతూ పాఠ్య పాఠ్యేతర అంశాలను నేర్చుకునే అవకాశం సమ్మర్ క్యాంప్‌ల ద్వారా లభిస్తుందని, ఈ అవకాశాన్ని ప్రతీ విద్యార్థి సద్వినియోగం చేసుకోవాలని రెంజల్ విద్యాశాఖ అధికారి కట్టా ఆంజనేయులు గ్రామ సర్పంచ్ లలితబుజ్జి అన్నారు. రెంజల్ పిఎంశ్రీ ఉన్నత పాఠశాలలో సోమవారం సమ్మర్ క్యాంప్‌ను ఆయన ప్రారంభించారు. ఈ క్యాంప్‌లో యోగ,ప్రాణాయామం ,మెడిటేషన్ , స్పోకెన్ ఇంగ్లీష్, , శాస్త్రీయ నృత్యం, , కంప్యూటర్, ఇండోర్ గేమ్స్ అయినటువంటి చదరంగం మొదలైన అంశాలు ఈ సమ్మర్ క్యాంప్‌లో శిక్షణ ఇవ్వనున్నారని . ఈ సందర్భంగా మండల అభివృద్ధి అధికారి మాట్లాడుతూ ప్రతి ఒక విద్యార్థి ఈ శిక్షణలో పాల్గొనే అవకాశాన్ని వినియోగించుకోవాలన్నారు. ఇక్కడ నేర్చుకున్న వివిధ అం శాలు జీవితంలో ఎదగడానికి ఉపకరిస్తాయన్నారు. ఈ సందర్భంగా మండల విద్యాశాఖ అధికారి కట్టా ఆంజనేయులు మాట్లాడుతూ ఈ క్యాంప్ పది హేను రోజులపాటు సక్రమంగా కొనసాగుతుందని ఇంకా ఆసక్తిగా ఉన్న విద్యార్థులు ఇందులో చేరాల్సిందిగా తల్లిదండ్రులకు విజ్ఞప్తి చేశారు . ఈ కార్యక్రమంలో, సర్పంచ్ లలితాబుజ్జి, ఉప



సర్పంచ్ చీలం మానసరాకేశ్ రెడ్డి, పిఆర్టీ యూ మండలధ్యక్షుడు సోమలింగం గౌడ్, ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్ రెడ్డి,కునేపల్లి ప్రధానోపాధ్యాయురాలు అనురాధ,విద్యార్థినులు తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులు సమ్మర్ క్యాంప్‌లను సద్వినియోగం చేసుకోవాలి ఎంఈవో.

**రెంజల్, మే 11(ప్రజాజ్యోతి ):** విద్యార్థులు సమ్మర్ క్యాంపు లను సద్వినియోగం చేసుకోవాలి వేసవి సెలవుల్లో విజ్ఞానంతో పాటు వినోదాన్ని పొందుతూ పాఠ్య పాఠ్యేతర అంశాలను నేర్చుకునే అవకాశం సమ్మర్ క్యాంప్‌ల ద్వారా లభిస్తుందని, ఈ అవకాశాన్ని ప్రతీ విద్యార్థి సద్వినియోగం చేసుకోవాలని రెంజల్ విద్యాశాఖ అధికారి కట్టా ఆంజనేయులు గ్రామ సర్పంచ్ లలితబుజ్జి అన్నారు. రెంజల్ పిఎంశ్రీ ఉన్నత పాఠశాలలో సోమవారం సమ్మర్ క్యాంప్‌ను ఆయన ప్రారంభించారు. ఈ క్యాంప్‌లో యోగ,ప్రాణాయామం ,మెడిటేషన్ , స్పోకెన్ ఇంగ్లీష్, , శాస్త్రీయ నృత్యం, , కంప్యూటర్, ఇండోర్ గేమ్స్ అయినటువంటి చదరంగం మొదలైన అంశాలు ఈ సమ్మర్ క్యాంప్‌లో శిక్షణ ఇవ్వనున్నారని . ఈ సందర్భంగా మండల అభివృద్ధి అధికారి మాట్లాడుతూ ప్రతి ఒక విద్యార్థి ఈ శిక్షణలో పాల్గొనే అవకాశాన్ని వినియోగించుకోవాలన్నారు. ఇక్కడ నేర్చుకున్న వివిధ అం శాలు జీవితంలో ఎదగడానికి ఉపకరిస్తాయన్నారు. ఈ సందర్భంగా మండల విద్యాశాఖ అధికారి కట్టా ఆంజనేయులు మాట్లాడుతూ ఈ క్యాంప్ పది హేను రోజులపాటు సక్రమంగా కొనసాగుతుందని ఇంకా ఆసక్తిగా ఉన్న విద్యార్థులు ఇందులో చేరాల్సిందిగా తల్లిదండ్రులకు విజ్ఞప్తి చేశారు . ఈ కార్యక్రమంలో, సర్పంచ్ లలితాబుజ్జి, ఉప సర్పంచ్ చీలం మానసరాకేశ్ రెడ్డి, పిఆర్టీ యూ మండలధ్యక్షుడు సోమలింగం గౌడ్, ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్ రెడ్డి,కునేపల్లి ప్రధానోపాధ్యాయురాలు అనురాధ,విద్యార్థినులు తదితరులు పాల్గొన్నారు.



# విద్యా వారోత్సవాలను ప్రారంభించిన జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్

**కామారెడ్డి ప్రతినిధి మే 11. (ప్రజాజ్యోతి)** ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణలో భాగంగా నిర్వహిస్తున్న విద్యా వారోత్సవాల తొలి రోజు కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ సోమవారం పాల్వంచ మండలం భవానిపేట్ తాండా కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయం (కేజీబీవీ)లో జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, విద్యా వారోత్సవాల సందర్భంగా నిర్వహించనున్న సమ్మర్ క్యాంప్ ఈ నెల 11వ తేదీ నుండి 25వ తేదీ వరకు కొనసాగుతుందని తెలిపారు. కేజీబీవీ విద్యార్థినులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని తమ ప్రతిభ, నైపుణ్యాలను మరింత అభివృద్ధి చేసుకోవాలని జిల్లా కలెక్టర్ సూచించారు. విద్యార్థుల సమగ్ర అభివృద్ధికి ప్రభుత్వం విద్యా రంగానికి ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తోందని తెలిపారు. ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్యతో పాటు విద్యార్థులకు అవసరమైన అన్ని మౌలిక వసతులు కల్పిస్తున్నామని పేర్కొన్నారు. విద్యార్థులు విద్యతో పాటు క్రీడలు, సాంస్కృతిక కార్యక్రమాల్లోనూ ప్రతిభ కనబరచాలని సూచించారు. ఉపాధ్యాయులు విద్యార్థుల భవిష్యత్‌కు బలమైన పునాది వేయడంలో కీలక పాత్ర పోషించాలని అన్నారు. విద్యార్థినులు నాణ్యమైన విద్యను అందిపుచ్చుకొని ఉన్నత లక్ష్యాలను సాధించాలని సూచించారు. విద్య కేవలం పాఠ్యాంశాలకే పరిమితం కాకుండా వ్యక్తిత్వ వికాసం, క్రమశిక్షణ, నైపుణ్యాభివృద్ధికి దోహదపడాలని పేర్కొన్నారు. ప్రభుత్వ విద్యాసంస్థల్లో విద్యార్థులకు మెరుగైన సౌకర్యాలు, నాణ్యమైన బోధన అందించేందుకు ప్రభుత్వం ప్రత్యేక చర్యలు చేపడుతోందని తెలిపారు. విద్యా వారోత్సవాల ద్వారా విద్యార్థుల్లో సృజనాత్మకత, నాయకత్వ లక్షణాలు, సామాజిక బాధ్యత, ఆత్మవిశ్వాసం పెంపొందుతాయని తెలిపారు.

ఈ సందర్భంగా విద్యార్థులు నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు, ప్రదర్శనలను తిలకించి అభినందించారు.

ఈ కార్యక్రమంలో బీసీ వెల్ఫేర్ జయరాజ్ పాల్వంచ తాసిల్దార్ జనార్ధన్. డిఎల్పిఓ శ్రీనివాస్.ఎంఈఓ. ప్రిన్సిపల్ మహిషా. డిఈసిఓ సుకన్య సంబంధిత శాఖ అధికారులు, పాఠశాల సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.









# కామారెడ్డి పట్టణ పోలీసుల చాకచక్యం చోరీకి గురైన 3 డిసిఎం బ్యాటరీలు స్వాధీనం,

నిందితుడు అరెస్ట్

నిజాంసాగర్ చౌరస్తా వాహన తనిఖీల్లో చిక్కిన పాత నేరస్థుడు

మద్యం, జల్సాల కోసం దొంగతనం --తాళం పగులగొట్టి బ్యాటరీల అపహరణ

జిల్లా ఎస్పి యం రాజేష్ చంద్ర





**కామారెడ్డి ప్రతినిధి మే 11. (ప్రజాజ్యోతి)** కామారెడ్డి పట్టణంలో మూడు బ్యాటరీలను పోలీసులు స్వాధీనం చేసుకొని, ఈ ఘటనకు పాల్పడిన ఒక నిందితుడిని అరెస్టు చేశారు. ఫిర్యాదుదారుడైన మాలోత్ రవికుమార్ (తండ్రి) చందా, వయస్సు 28 సంవత్సరాలు, వృత్తి డ్రైవర్, నివాసం బంజేపల్లి గ్రామం, మాచారెడ్డి మండలం తనకు చెందిన డీసీఎం వాహనం బ్యాటరీ మరియు తన స్నేహితుడు గుగులోత్ సుభాష్‌కు చెందిన డీసీఎం వాహనం బ్యాటరీ చెడిపోవడంతో కొత్త బ్యాటరీలను కొనుగోలు చేశారు. 30.04.2026 రాత్రి ఆలస్యమవడంతో, వాటితో పాటు మరో కొత్త బ్యాటరీ కలిపి మొత్తం మూడు బ్యాటరీలను తమ కార్యాలయంలో భద్రపరచి వెళ్లారు. తదుపరి రోజు ఉదయం కార్యాలయానికి వచ్చి చూడగా, గుర్తు తెలియని వ్యక్తులు కార్యాలయ తాళం పగులగొట్టి లోపలికి ప్రవేశించి మూడు బ్యాటరీలను దొంగిలించినట్లు గుర్తించారు. ఈ మేరకు కామారెడ్డి పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు అందడంతో కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. కామారెడ్డి జిల్లాలో శాంతిభద్రతల పరిరక్షణ మరియు నేరాల నియంత్రణకు జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు, డీఎస్పీ మధుసూదన్ పర్యవేక్షణలో ప్రత్యేక బృందాలు ఏర్పాటు చేసి నిందితుడి కొరకు నిఘా కొనసాగిస్తున్నారు. ఈ క్రమంలో నిజాంసాగర్ చౌరస్తా వద్ద నిర్వహించిన వాహన తనిఖీలలో ఒక ఆటోలో మూడు బ్యాటరీలను తరలిస్తున్న వ్యక్తి అనుమానాస్పదంగా కనిపించాడు. పోలీసులు ప్రశ్నించగా పొంతనలేని సమాధానాలు ఇవ్వడంతో అదుపులోకి తీసుకుని విచారించగా, ఆ బ్యాటరీలను దొంగిలించినట్లు నిందితుడు ఒప్పుకున్నాడు. కేసు వివరాల్లోకి వెళ్తే...

నిందితుడైన అల్లం శివ కుమార్ (తండ్రి: బేతయ్య, వయస్సు: 25 సంవత్సరాలు, వృత్తి: డ్రైవర్, నివాసం: అశోక్ నగర్ కాలనీ, కామారెడ్డి) పోలీసులు అదుపులోకి తీసుకొని విచారించగా, మద్యం సేవించడం మరియు జల్సాలకు అధికంగా డబ్బులు అవసరం కావడంతో సులభంగా డబ్బు సంపాదించాలనే ఉద్దేశంతో దొంగతనాలకు పాల్పడుతున్నట్లు ఒప్పుకున్నాడు. విచారణలో భాగంగా, తేదీ 30.04.2026 రాత్రి సుమారు 9:00 గంటల సమయంలో కామారెడ్డి పట్టణంలోని గంజ్ మార్కెట్ ప్రాంతంలో తిరుగుతూ ఉండగా తాళం వేసి ఉన్న ఒక కార్యాలయాన్ని గమనించినట్లు తెలిపాడు. అనంతరం ఆ కార్యాలయ తాళం పగులగొట్టి లోపలికి ప్రవేశించి, అక్కడ నిల్వ ఉంచిన మూడు డీసీఎం బ్యాటరీలను దొంగిలించినట్లు వెల్లడించాడు. దొంగిలించిన బ్యాటరీలను ఎవరికి అనుమానం రాకుండా అమ్మివేద్దామని ముందుగా తన ఇంటికి తీసుకెళ్లి దాచిపెట్టినట్లు నిందితుడు ఒప్పుకున్నాడు. నిందితుడు ని అరెస్ట్ చేసి కోర్టు కు పంపడం జరుగుతుంది. సదరు నిందితుడు పాత నేరస్థుడని, ఇతనిపై గతంలో కామారెడ్డి పోలీస్ స్టేషన్‌లో ఒక దాడి కేసు మరియు ఒక హత్యాయత్నం కేసుతో పాటు, దేవునిపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో మరొక హత్యాయత్నం కేసు నమోదై ఉన్నాయని విచారణలో తేలింది

నిందితుడి వివరాలు: అల్లం శివకుమార్, తండ్రి: బెత్తయ్య, వయస్సు: 25 సంవత్సరాలు, వృత్తి: డ్రైవర్, అశోక్ నగర్ కాలనీ, కామారెడ్డి. స్వాధీనం చేసుకున్న సొత్తు వివరాలు: మూడు డీసీఎం బ్యాటరీలు ఈ కేసును సీసీ కెమెరా ఫుటేజీలు, సాంకేతిక ఆధారాల సహాయంతో వేగంగా ఛేదించి నిందితుడిని అరెస్ట్ చేసిన కామారెడ్డి టౌన్ సీఐ బి. నరహరి, సీసీఎస్ ఇన్‌స్పెక్టర్ రామన్, ఎస్ఐలు ఉస్మాన్, నాగరాజు, సాయికిరణ్‌తో పాటు పోలీస్ సిబ్బంది రంగారావు, కమలాకర్, రాజు, సంపత్, రామస్వామి, మైసయ్య, సామి, శ్రీనివాస్‌లను జిల్లా ఎస్పీ యం. రాజేష్ చంద్ర, ప్రత్యేకంగా అభినందించారు. వారి అప్రమత్తత, సమన్వయం, సమర్థ దర్యాప్తుతో కేసు త్వరితగతిన ఛేదించబడిందని ఎస్పీ ప్రశంసించారు.

# సప్లిమెంటరీ ఇంటర్మీడియట్ పరీక్షల నిర్వహణపై సమీక్ష సమావేశం







**కామారెడ్డి ప్రతినిధి మే 11. (ప్రజాజ్యోతి)** ఈ నెల మే 13 నుండి 21 వరకు, 31 కేంద్రాలలో ఉదయం 9.00 గంటల నుండి మధ్యాహ్నం 12.00 గంటల వరకు మొదటి సంవత్సరం మధ్యాహ్నం 12.30 నుండి సాయంత్రం 5.30 వరకు ద్వితీయ సంవత్సరం సప్లిమెంటరీ ఇంటర్మీడియట్ పరీక్షల నిర్వహణకు సంబంధించిన ఏర్పాట్లపై జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో చీఫ్ సూపరింటెండెంట్లు, సంబంధిత శాఖల అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, పరీక్షలను ప్రశాంతంగా, పారదర్శకంగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు పకడ్బందీగా పూర్తి చేయాలని అధికారులకు సూచించారు. పరీక్షా కేంద్రాల్లో విద్యార్థులకు అవసరమైన తాగునీరు, విద్యుత్, ఫర్నిచర్, పారిశుద్ధ్యం వంటి మౌలిక సదుపాయాలు అందుబాటులో ఉండేలా చూడాలని ఆదేశించారు. పరీక్షల సమయంలో ఎటువంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా పోలీసు, వైద్య, విద్యుత్ శాఖలతో సమన్వయం చేసుకుని అవసరమైన చర్యలు తీసుకోవాలని సూచించారు. పరీక్షా నిర్వహణలో విధులు నిర్వర్తించే అధికారులు బాధ్యతాయుతంగా వ్యవహరించి పరీక్షలు సజావుగా నిర్వహించేందుకు కృషి చేయాలని జిల్లా కలెక్టర్ తెలిపారు. ఈ సమావేశం లో నోడల్ ఆఫీసర్ షేక్ సలాం, ప్రిన్సిపల్ ఎండి, యాకీనుద్దీన్ ఇర్ఫాన్ ఫాతిమ, చీఫ్ సూపరేబడెంట్లు, శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా సేవలో అంకితభావంతో ముందుకు సాగుతున్న ఇస్రోజీవాడి ఉప సర్పంచ్ సిద్ధం స్వామి

**గ్రామాభివృద్ధికి కంకణబద్ధుడై ప్రజల సమస్యల పరిష్కారంలో ముందుండే యువ నాయకుడు**

**వార్డ్ సభ్యునిగా ప్రారంభమైన సేవా ప్రయాణం... ఉప సర్పంచ్ స్థాయికి ఎదిగి గ్రామ ప్రజల విశ్వాసాన్ని నిలబెట్టుకున్న సేవాభావి ప్రజాప్రతినిధి**

**"ప్రజల కోసం పనిచేయడమే నా జీవిత లక్ష్యం" అంటూ అభివృద్ధి దిశగా నిరంతరం శ్రమిస్తున్న సిద్ధం స్వామి**

**కామారెడ్డి రూరల్ మే 11 ప్రజా జ్యోతి** కామారెడ్డి మండలం ఇస్రోజీవాడి గ్రామానికి చెందిన ఉప సర్పంచ్ సిద్ధం స్వామి ప్రస్తుతం గ్రామాభివృద్ధి కోసం అహర్నిశలు శ్రమిస్తూ ప్రజల ప్రశంసలు అందుకుంటున్నారు. గ్రామ ప్రజలకు ఎప్పుడూ అందుబాటులో ఉంటూ వారి సమస్యలను తెలుసుకొని వెంటనే పరిష్కరించేందుకు కృషి చేస్తున్న ఆయన సేవా తత్వం గ్రామంలో విశేష ఆదరణ పొందుతోంది. ప్రజల కష్టసుఖాల్లో భాగస్వామ్యం అవుతూ గ్రామ ప్రజల సంక్షేమమే తన ప్రధాన ధ్యేయమని భావిస్తూ సేవలందిస్తున్న సిద్ధం స్వామి యువ నాయకత్వానికి ప్రతీకగా నిలుస్తున్నారు.చిన్ననాటి నుంచే సామాజిక సేవా కార్యక్రమాలపై ఆసక్తి కలిగిన సిద్ధం స్వామి గ్రామంలో జరిగే ప్రతి కార్యక్రమంలో ముందుండి పాల్గొంటూ ప్రజలకు సహాయ సహకారాలు అందించేవారు. గ్రామంలో పేద కుటుంబాలు, వృద్ధులు, అనారోగ్యంతో బాధపడుతున్న వారు, ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్న వారికి తన వంతు సహాయం అందిస్తూ మంచి మనసున్న వ్యక్తిగా గుర్తింపు పొందారు. ఎవరికి ఏ కష్టం వచ్చినా వెంటనే స్పందిస్తూ గ్రామ ప్రజల అభిమానాన్ని సంపాదించారు. గ్రామంలో సేవా కార్యక్రమాల ద్వారా ప్రజలకు దగ్గరైన సిద్ధం స్వామి, ప్రజల విశ్వాసంతో గత గ్రామ పంచాయతీ ఎన్నికల్లో వార్డ్ సభ్యునిగా ఎన్నికయ్యారు. వార్డ్ సభ్యునిగా బాధ్యతలు చేపట్టిన తర్వాత గ్రామ సమస్యలను సమగ్రంగా అధ్యయనం చేసి వాటి పరిష్కారానికి కృషి ప్రారంభించారు. గ్రామంలోని ప్రతి వీధిని సందర్శిస్తూ ప్రజల సమస్యలను తెలుసుకొని వాటిని అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి ప్రయత్నించారు.

వార్డ్ సభ్యునిగా ఉన్న సమయంలో గ్రామంలో తాగునీటి సమస్యలు, పారిశుధ్య లోపాలు, రహదారుల సమస్యలు, కాలువల సమస్యలు, వీధి విద్యుత్ దీపాల సమస్యలు వంటి అనేక అంశాలపై ప్రత్యేక శ్రద్ధ చూపారు. గ్రామ ప్రజలకు అవసరమైన మౌలిక వసతులు కల్పించేందుకు గ్రామ పంచాయతీ సిబ్బంది, అధికారులతో సమన్వయం చేస్తూ అభివృద్ధి పనులను వేగవంతం చేశారు. గ్రామ ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చర్యలు తీసుకుంటూ మంచి ప్రజాప్రతినిధిగా గుర్తింపు పొందారు. ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలులో కూడా సిద్ధం స్వామి కీలక పాత్ర పోషించారు. రైతులకు రైతు బంధు, రైతు బీమా, మహిళలకు సంక్షేమ పథకాలు, వృద్ధులకు పింఛన్లు, విద్యార్థులకు ప్రభుత్వ పథకాలపై అవగాహన కల్పిస్తూ ప్రజలకు సహాయం చేశారు. ప్రభుత్వం అందిస్తున్న పథకాలు ప్రతి అర్హుడికి చేరేలా కృషి చేస్తూ గ్రామ ప్రజలకు మార్గదర్శనం చేశారు. గ్రామంలో జరిగే ప్రభుత్వ కార్యక్రమాలు, అభివృద్ధి పనులు, సంక్షేమ కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొంటూ ప్రజలకు అవగాహన కల్పించారు. పింఛన్లు, రేషన్ కార్డులు, ఉపాధి హామీ పనులు, రైతు సంక్షేమ పథకాలు వంటి అంశాల్లో ప్రజలకు సహాయం చేస్తూ మంచి పేరు సంపాదించారు. గ్రామ ప్రజలకు ప్రభుత్వ పథకాల ప్రయోజనాలు అందేలా ప్రత్యేక శ్రద్ధ తీసుకున్నారు.

వార్డ్ సభ్యునిగా తన పదవీకాలంలో ప్రజలకు అందించిన సేవలను గుర్తించిన గ్రామ ప్రజలు ఈ ఎన్నికల్లో ఆయనకు మద్దతు తెలుపుతూ ఉప సర్పంచ్ పదవికి ఎన్నుకున్నారు. ఉప సర్పంచ్‌గా బాధ్యతలు స్వీకరించిన తర్వాత గ్రామాభివృద్ధి పనుల్లో మరింత చురుకుదనంతో పాల్గొంటున్నారు. గ్రామంలో జరుగుతున్న ప్రతి అభివృద్ధి కార్యక్రమాన్ని దగ్గరుండి పర్యవేక్షిస్తూ ప్రజలకు మెరుగైన సౌకర్యాలు అందేలా కృషి చేస్తున్నారు. గ్రామంలో సీసీ రోడ్లు, డ్రైనేజీ కాలువలు, తాగునీటి పైప్‌లైన్లు, వీధి విద్యుత్ దీపాల ఏర్పాటు, గ్రామ శుభ్రత వంటి మౌలిక వసతుల అభివృద్ధికి ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తున్నారు. గ్రామాన్ని పరిశుభ్రమైన గ్రామంగా తీర్చిదిద్దేందుకు గ్రామ పంచాయతీ సిబ్బందితో కలిసి పనిచేస్తూ ప్రతి రోజు పరిశుభ్రత పనులను పర్యవేక్షిస్తున్నారు. గ్రామ ప్రజల్లో పరిశుభ్రతపై అవగాహన కల్పిస్తూ ఆరోగ్యకరమైన వాతావరణం కోసం కృషి చేస్తున్నారు. పర్యావరణ పరిరక్షణలో భాగంగా గ్రామంలో మొక్కలు నాటే కార్యక్రమాలను విస్తృతంగా నిర్వహిస్తున్నారు. గ్రామ యువత, విద్యార్థులను మొక్కల సంరక్షణలో భాగస్వామ్యం చేస్తూ పచ్చదనం పెంపుకు కృషి చేస్తున్నారు. "పచ్చని గ్రామం -- ఆరోగ్యకర జీవనం" అనే లక్ష్యంతో గ్రామాన్ని హరిత గ్రామంగా తీర్చిదిద్దేందుకు ప్రయత్నిస్తున్నారు. ఉపాధి హామీ పథకం పనుల్లో కూడా చురుకుగా పాల్గొంటూ గ్రామ కూలీలకు ఉపాధి అవకాశాలు కల్పించేందుకు చర్యలు తీసుకుంటున్నారు. చెరువుల అభివృద్ధి, కాలువల శుభ్రత, గ్రామ రహదారుల మరమ్మతులు వంటి పనుల్లో ఉపాధి హామీ పనులను సమర్థంగా వినియోగిస్తున్నారు. పనుల్లో పారదర్శకత పాటిస్తూ కూలీలకు సమయానికి వేతనాలు అందేలా అధికారులతో సమన్వయం చేస్తున్నారు. విద్యాభివృద్ధికి కూడా సిద్ధం స్వామి ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తున్నారు. గ్రామంలోని ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు అవసరమైన సదుపాయాలు కల్పించేందుకు కృషి చేస్తున్నారు. పాఠశాలల్లో పరిశుభ్రత, తాగునీటి సదుపాయాలు, మౌలిక వసతుల అభివృద్ధిపై దృష్టి సారిస్తున్నారు. విద్యార్థులు ఉన్నత చదువులు చదివి గ్రామానికి మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షిస్తూ వారికి ప్రోత్సాహం అందిస్తున్నారు. యువత గ్రామాభివృద్ధిలో భాగస్వామ్యం కావాలని భావిస్తూ వారికి ప్రోత్సాహం అందిస్తున్నారు. క్రీడలు, సామాజిక సేవా కార్యక్రమాలు, అవగాహన కార్యక్రమాల్లో యువతను భాగస్వామ్యం చేస్తూ గ్రామంలో ఐక్యత పెంపొందించేందుకు కృషి చేస్తున్నారు. యువతకు మంచి మార్గనిర్దేశం చేస్తూ గ్రామ భవిష్యత్తు కోసం పనిచేస్తున్నారు.

గ్రామంలో జరిగే ఆధ్యాత్మిక కార్యక్రమాలు, జాతరలు, బోనాలు, పండుగలు, సామాజిక సేవా కార్యక్రమాల్లో సిద్ధం స్వామి చురుకుగా పాల్గొంటూ ప్రజలతో మమేకమవుతున్నారు. ప్రతి కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు గ్రామ ప్రజలతో కలిసి పనిచేస్తూ అందరి ప్రశంసలు అందుకుంటున్నారు. గ్రామంలో సామరస్య వాతావరణం నెలకొనేలా అన్ని వర్గాల ప్రజలను కలుపుకుపోతూ ఆదర్శ నాయకత్వాన్ని ప్రదర్శిస్తున్నారు. ప్రజలకు ఏ సమయంలోనైనా అందుబాటులో



ఉంటూ గ్రామ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్న సిద్ధం స్వామి సేవలను గ్రామ ప్రజలు ప్రశంసిస్తున్నారు. ప్రమాదాలు, అనారోగ్య సమస్యలు, పేద కుటుంబాల ఇబ్బందులు వంటి సందర్భాల్లో వెంటనే స్పందిస్తూ ఆర్థిక సహాయం, ఇతర సహకారం అందిస్తున్నారు. సేవా కార్యక్రమాల్లో కూడా చురుకుగా పాల్గొంటూ మానవత్వాన్ని చాటుకుంటున్నారు.

గ్రామాభివృద్ధి కోసం ఇంకా మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టాలని, ప్రజలకు మెరుగైన సౌకర్యాలు అందించాలని సిద్ధం స్వామి తపన పడుతున్నారు. మంచి ఒరవడిలో పని చేస్తూ ఇస్రోజీవాడిని మండలంలోనే ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దాలని లక్ష్యంగా పెట్టుకొని ముందుకు సాగుతున్నారు. ప్రజల ఆశీస్సులు, సహకారంతో గ్రామాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేయాలని సంకల్పంతో పనిచేస్తున్నారు. "ప్రజలు నాపై ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకోవడం నా బాధ్యత. గ్రామ ప్రజలకు ఎప్పుడూ అందుబాటులో ఉంటూ వారి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తాను. ఇంకా మరిన్ని అభివృద్ధి పనులు చేపట్టి ఇస్రోజీవాడిని మండలంలోనే ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దేందుకు శ్రమిస్తాను. ప్రజల కోసం పనిచేయడమే నా జీవిత లక్ష్యం" అని ఉప సర్పంచ్ సిద్ధం స్వామి తెలిపారు.

గ్రామ ప్రజలు కూడా సిద్ధం స్వామి సేవలను ప్రశంసిస్తూ ఆయన ప్రజలకు దగ్గరగా ఉంటూ గ్రామాభివృద్ధికి విశేష కృషి చేస్తున్నారని పేర్కొన్నారు. భవిష్యత్తులో కూడా ఆయన గ్రామానికి మరింత సేవ చేసి మంచి నాయకుడిగా ఎదగాలని గ్రామ పెద్దలు, యువత, మహిళలు ఆకాంక్షిస్తున్నారు.

# ఫార్మర్ రిజిస్ట్రీలో 67.65 శాతం నమోదు పూర్తి





**కామారెడ్డి ప్రతినిధి మే 11. (ప్రజాజ్యోతి)** జిల్లాలో ఫార్మర్ రిజిస్ట్రీ కార్యక్రమం పురోగతిపై జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ సోమవారం కలెక్టరేట్ సమావేశం మందిరం లో సమీక్ష నిర్వహించారు. రైతుల నమోదు ప్రక్రియను వేగవంతంగా పూర్తి చేయాలని సంబంధిత అధికారులకు సూచించారు. జిల్లాలో మొత్తం 3,12,939 పీపీబీలు (పిపిబిఎస్) ఉండగా, ఇప్పటివరకు 2,11,691 మంది రైతుల నమోదులు పూర్తయ్యాయని, దీంతో ఫార్మర్ రిజిస్ట్రీ కార్యక్రమం 67.65 శాతం పూర్తి అయినట్లు తెలిపారు. మిగిలిన రైతుల నమోదు ప్రక్రియను త్వరితగతిన పూర్తి చేయాలని, ప్రతి అర్హత రైతు వివరాలు నమోదు అయ్యేలా క్షేత్రస్థాయిలో అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు.

రైతులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా నమోదు ప్రక్రియ నిర్వహించాలని, అవసరమైన సహాయం అందించాలని సంబంధిత శాఖ అధికారులకు సూచించారు. అనంతరం

జూన్ 2 నాటికి ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలు పూర్తి చేసి గృహప్రవేశాలకు సిద్ధంగా ఉండాలి తహసీల్దార్లు, సంబంధిత అధికారులకు పలు సూచనలు చేశారు. జిల్లాలో నిర్మాణంలో ఉన్న ఇందిరమ్మ ఇళ్ల పనులను వేగవంతం చేసి జూన్ 2వ తేదీ నాటికి పూర్తి చేసి గృహ ప్రవేశాలకు సిద్ధంగా ఉంచాలని జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ అధికారులను ఆదేశించారు. ఈ మేరకు నిర్వహించిన సమీక్ష సమావేశంలో తహసీల్దార్లు, సంబంధిత శాఖల అధికారులతో జిల్లా కలెక్టర్ మాట్లాడారు. ఇళ్ల నిర్మాణంలో ఎటువంటి జాప్యం లేకుండా పనులు నిరంతరం కొనసాగించేలా పర్యవేక్షణ చేయాలని సూచించారు. లబ్ధిదారులకు అవసరమైన నిర్మాణ సామగ్రి, సాంకేతిక సహాయం, ఇతర సదుపాయాలు సకాలంలో అందేలా చర్యలు తీసుకోవాలని అధికారులకు ఆదేశించారు. ప్రతి ఇంటి పనుల పురోగతిని క్రమం తప్పకుండా పరిశీలించి సమస్యలు ఉంటే వెంటనే పరిష్కరించాలని తెలిపారు. జూన్ 2 నాటికి అన్ని ఇళ్లను పూర్తి చేసి లబ్ధిదారులు గృహ ప్రవేశాలు చేసుకునేలా అధికారులు సమన్వయంతో పనిచేయాలని జిల్లా కలెక్టర్ సూచించారు.

## ఆదర్శ పాఠశాల లో వేసవి శిక్షణ శిబిరం ప్రారంభం

**శిబిరాన్ని ప్రారంభించిన సర్పంచ్ వంకాయల శిరీష-రవి**




**సదాశివనగర్, మే 11(ప్రజాజ్యోతి)** సదాశివనగర్ ఆదర్శ పాఠశాలలో స్థానిక ప్రిన్సిపల్ రాజారెడ్డి. అధ్యక్షతన వేసవి శిక్షణ శిబిరాన్ని ప్రారంభించిన సర్పంచ్ వంకాయల శిరీష-రవి. ఆమె మాట్లాడుతూ 99 రోజుల ప్రజా పాలన ప్రణాళికలో భాగంగా ప్రభుత్వం ఏర్పాటు చేసిన క్రీడా శిక్షణ శిబిరాన్ని విద్యార్థులందరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు. శిబిరంలో విద్యార్థులకు ఆటపాటలతో పాటు కంప్యూటర్ శిక్షణ ఇవ్వడం జరుగుతుంది అని అన్నారు. ఈ శిక్షణ శిబిరాన్ని ఉద్దేశించి ప్రిన్సిపాల్ రాజారెడ్డి. మాట్లాడుతూ ఆదర్శ పాఠశాల విద్యార్థులే కాకుండా మండల పరిధిలోని అన్ని ప్రభుత్వ పాఠశాలలకు సంబంధించిన విద్యార్థులు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని కోరారు. శిక్షణ శిబిరంలో పాల్గొని విద్యార్థిని విద్యార్థులు నేరుగా ఆదర్శ పాఠశాలలో సంప్రదించాలి వీరికి కూడా అల్పాహారం అందజేయడం జరుగుతుందన్నారు.ఈ శిక్షణ శిబిరం వల్ల విద్యార్థుల్లో సృజనాత్మకతతో పాటు నాయకత్వ లక్షణాలు పెంపొందుతాయి అని తెలియజేశారు. ఈ శిక్షణ శిబిరం 25 మే 2026 వరకు కొనసాగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖ అధికారి యోసెఫ్. అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ మెంబర్ రజిత. ఏఎంసి చైర్మన్ సంగ్య నాయక్. వడ్ల రాజేందర్. విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొనడం జరిగింది.

## కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షునికి సన్మానం



**సదాశివనగర్, మే 11 (ప్రజాజ్యోతి)** సదాశివనగర్ మండల కాంగ్రెస్ పార్టీ నూతనంగా ఎన్నికైన మండల అధ్యక్షుడు నల్ల మహిపాల్ రెడ్డి. ని కాంగ్రెస్ పార్టీ సదాశివనగర్ మండల యూత్ అధ్యక్షుడు శ్యాంబాబు. మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు పాల్గొన్నారు.

## గాంధారిలో ఘనంగా 'విద్యా వారోత్సవాలు' ప్రారంభం




**గాంధారి, మే 11 (ప్రజాజ్యోతి)** పాఠశాల విద్య -- ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న 99 రోజుల యాక్షన్ ప్లాన్‌లో భాగంగా గాంధారి మండల కేంద్రంలోని పీఎం శ్రీ జెడ్పీహెచ్ఎస్ పాఠశాలలో సోమవారం "విద్యా వారోత్సవాలు" ఘనంగా ప్రారంభమయ్యాయి. మే 11 నుంచి మే 17 వరకు వారం రోజుల పాటు నిర్వహించనున్న ఈ ఉత్సవాలకు విద్యార్థులు ఉత్సాహంగా హాజరయ్యారు.ఈ సందర్భంగా 6వ తరగతి నుంచి 9వ తరగతి విద్యార్థుల కోసం ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన వేసవి శిక్షణ శిబిరాన్ని ముఖ్య అతిథులు జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. విద్యార్థుల్లో సృజనాత్మకత, ఆత్మవిశ్వాసం, భావ వ్యక్తీకరణ నైపుణ్యాలను పెంపొందించే లక్ష్యంతో ఈ శిబిరాన్ని నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు.శిబిరంలో అబాకస్, స్పోకెన్ ఇంగ్లీష్, ఆర్ట్ అండ్ క్రాఫ్ట్, ఇండోర్ గేమ్స్ వంటి అంశాల్లో శిక్షణ ఇవ్వనున్నారు. మే 11 నుంచి మే 25 వరకు ప్రతిరోజూ ఉదయం 8 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు శిక్షణ కొనసాగనుంది.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరైన గాంధారి సర్పంచ్ మమ్మాయి రేణుక -- సంజీవ్ యాదవ్, మండల విద్యాధికారి శ్రీహరి మాట్లాడుతూ.. ఇటువంటి శిక్షణ శిబిరాలు విద్యార్థుల్లో దాగి ఉన్న ప్రతిభను వెలికితీస్తాయని పేర్కొన్నారు. విద్యార్థులు వేసవి సెలవులను సద్వినియోగం చేసుకొని భవిష్యత్తుకు ఉపయోగపడే నైపుణ్యాలను అభివృద్ధి చేసుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ఏఏపీసీ చైర్‌పర్సన్ శారద, ప్రధానోపాధ్యాయురాలు సుజాత, గండివేట్ జెడ్పీహెచ్ఎస్ ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస్, ఉపాధ్యాయ బృందం, సిబ్బంది పాల్గొన్నారు. వేసవి సెలవులను వృథా చేయకుండా పెద్ద సంఖ్యలో విద్యార్థులు ఈ శిబిరానికి హాజరుకావలని తెలిపారు.

## కరీంనగర్ డైరీ ఆధ్వర్యంలో పాడిరైతుకు పుస్తెమట్టెలు వితరణ



నాగిరెడ్డిపేట్, మే11(ప్రజాజ్యోతి): కరీంనగర్ డైరీ చైర్మన్ చలిమేడ రాజేశ్వరావు ఆధ్వర్యంలో నాగిరెడ్డిపేట్ మండలంలోని జప్తి జాన్కంపల్లి గ్రామంలో పాడిరైతైన జోడు నాగయ్య కూతురు సౌజన్య పెళ్ళికి పుస్తెమట్టెలను సోమవారం డైరీ మేనేజర్ సాయికుమార్ వితరణ చేసారు.ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ కరీంనగర్ డైరీ పాల కేంద్రంలో 225 రోజులుగాను 225లీటర్లు నిరంతరంగా పాలు పోసిన ప్రతి పాడిరైతు కుటుంబంలో ఆడబిడ్డ పెళ్లికి పుస్తెమట్టెలు వితరణ చేయడం జరుగుతుందని ఆయన పేర్కొన్నారు. కరీంనగర్ డైరీలోని ప్రతి పాడి రైతుకు రైతు భీమా ఉంటుందని,150లీటర్లు 150రోజు పాలు పోసిన పాడిరైతులకు రూ.50వేలు రైతుభీమా అందిస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు.గేదెలకు కూడా ఇన్సూరెన్సు ఇవ్వడం జరుగుతుందని పాడిరైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో సూపర్వజర్ అన్నం సాయిలు, కార్యదర్శి గోపాల్ మరియు పాడి రైతులు పాల్గొన్నారు.

# కామారెడ్డి టౌన్ పోలీసుల చాకచక్యం శ్లోక లిక్కర్ మార్ట్ చోరీ కేసు ఛేదన,

**ఇద్దరు అంతర్ జిల్లా నిందితులు అరెస్ట్**

**అదుపులో ఉన్న ఒక జువెనైల్**

**50 వేల నగదు చోరీ కేసును ఛేదించిన కామారెడ్డి పోలీసులు**

**జిల్లా ఎస్పి యం రాజేష్**




**కామారెడ్డి ప్రతినిధి మే 11. (ప్రజాజ్యోతి)** కామారెడ్డి పట్టణంలోని శ్లోక లిక్కర్ మార్ట్ లో జరిగిన దొంగతనం కేసును కామారెడ్డి టౌన్ పోలీసులు చాకచక్యంగా ఛేదించి, ఇద్దరు నిందితులతో పాటు ఒక జువెనైల్‌ను అదుపులోకి తీసుకున్నారు. ఫిర్యాదుదారుడు జనగామ శ్రీనివాస్ గౌడ్ (46), వ్యాపారి, క్యాసంపల్లి (గ్రామం) కామారెడ్డి, తన ఫిర్యాదులో తేదీ 07.05.2026 రాత్రి సుమారు 10.00 గంటలకు షాపును మూసివేసి ఇంటికి వెళ్లినట్లు తెలిపారు. మరుసటి రోజు ఉదయం 05.00 గంటలకు షాపు వద్దకు వచ్చి చూడగా షట్టర్ తాళాలు పగులగొట్టబడి ఉండటంతో పాటు, లోపల గాజు ధ్వంసం చేయబడి, క్యాష్ కౌంటర్‌లో ఉంచిన సుమారు ?50,000 నగదు దొంగిలించబడినట్లు గుర్తించారు. ఈ మేరకు కామారెడ్డి టౌన్ పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. కామారెడ్డి జిల్లా ఎస్పీ యం. రాజేష్ చంద్ర, ఆదేశాల మేరకు, డీఎస్పీ మధుసూదన్ పర్యవేక్షణలో, టౌన్ సీఐ బి. నరహరి ఆధ్వర్యంలో ప్రత్యేక బృందం సీసీటీవీ ఫుటేజ్, సాంకేతిక ఆధారాలు, అనుమానితుల కదలికలను విశ్లేషిస్తూ దర్యాప్తు చేపట్టింది. సోమవారం కామారెడ్డి మున్సిపల్ కార్యాలయం ఎదుట వాహనాల తనిఖీలు నిర్వహిస్తున్న సమయంలో ఆటోలో ప్రయాణిస్తున్న ముగ్గురు యువకుల ప్రవర్తన అనుమానాస్పదంగా కనిపించడంతో వారిని అదుపులోకి తీసుకుని విచారించారు. విచారణలో వారు షేక్ ఇర్ఫాన్, మహమ్మద్ నూరుద్దీన్ మరియు ఒక జువెనైల్‌గా గుర్తించబడ్డారు. వీరు శ్లోక్ లిక్కర్ మార్ట్‌లో జరిగిన దొంగతనాన్ని తామే చేసినట్లు ఒప్పుకున్నారు. కేసు వివరాల్లోకి వెళ్తే... నిందితులు సులభంగా డబ్బు సంపాదించాలనే ఉద్దేశంతో హైదరాబాద్‌లోని కూకట్‌పల్లి హౌసింగ్ బోర్డ్ ప్రాంతంలో ఒక ఆటోను దొంగతనం చేసి, అదే వాహనంలో కామారెడ్డికి వచ్చారు. రాత్రి సమయంలో దొంగతనానికి అనువైన ప్రదేశాల కోసం తిరుగుతూ, సిరిసిల్ల రోడ్డులోని శ్లోక్ లిక్కర్ మార్ట్‌ను లక్ష్యంగా ఎంచుకున్నారు. షట్టర్ తాళాలను ఇనుప రాడ్‌తో పగులగొట్టి లోపలికి ప్రవేశించి, క్యాష్ కౌంటర్‌లో ఉన్న ?50,000 నగదును దొంగతనం చేసి హైదరాబాద్‌కు వెళ్లిపోయారు. అనంతరం మరో దొంగతనం చేసేందుకు మళ్లీ కామారెడ్డికి వచ్చిన సమయంలో పోలీసులు వారిని పట్టుకున్నారు.

నిందితుల వివరాలు

షేక్ ఇర్ఫాన్, తండ్రి: రంజాన్, వయస్సు 18 సంవత్సరాలు, నివాసం: హైదరాబాద్.

2. ఒక జువెనైల్ బాలుడు (జేసిఎల్).

2 . అఖిల్ (ప్రతుత్తం పరారీలో ఉన్నాడు)

స్వాధీనం చేసుకున్న వాటి వివరాలు

నగదు ?16,500/-

నేరానికి ఉపయోగించిన ఆటో రిక్షా

ఒక ఇనుప రాడ్.

ూ1 -గతములో మీర్ చౌక్ లో ద్విచక్ర వాహనం, డబీలపూర్ అఫ్జల్ గంజ్ లలో రాబరీ కేసులలో,

ూ2 - చందా నగర్ ర బాల నగర్ పోలీసు స్టేషన్ లలో రెండు దొంగతనం కేసులలో నిందితుడిగా ఉన్నారు.

ఈ కేసును సీసీ కెమెరా ఫుటేజీలు, సాంకేతిక ఆధారాల సహాయంతో వేగంగా ఛేదించి నిందితుడిని అరెస్ట్ చేసిన కామారెడ్డి టౌన్ సీఐ బి. నరహరి, సీసీఎస్ ఇన్‌స్పెక్టర్ రామన్, ఎస్ఐలు ఉస్మాన్, నాగరాజు, సాయికిరణ్‌తో పాటు పోలీస్ సిబ్బంది రంగారావు, కమలాకర్, రాజు, సంపత్, రామస్వామి, మైసయ్య, సామి, శ్రీనివాస్‌లను జిల్లా ఎస్పీ యం.రాజేష్ చంద్ర, ప్రత్యేకంగా అభినందించారు. వారి అప్రమత్తత, సమన్వయం, సమర్థ దర్యాప్తుతో కేసు త్వరితగతిన ఛేదించబడిందని ఎస్పీ ప్రశంసించారు.

# ఓటర్ల ప్రత్యేక సమగ్ర సవరణ మ్యాపింగ్ ప్రక్రియ పకడ్బందీగా చేపట్టాలి

**రాష్ట్ర ముఖ్య ఎలక్ట్రోరల్ అధికారి సుదర్శన్ రెడ్డి**







**కామారెడ్డి ప్రతినిధి మే 11. (ప్రజాజ్యోతి)** ఓటర్ల ప్రత్యేక సమగ్ర సవరణ మ్యాపింగ్ ప్రక్రియను పకడ్బందీగా చేపట్టాలని రాష్ట్ర ముఖ్య ఎలక్ట్రోరల్ అధికారి సుదర్శన్ రెడ్డి సూచించారు. సోమవారం హైదరాబాద్ నుంచి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అన్ని జిల్లాల కలెక్టర్లు, ఎన్నికల అధికారులు, సహాయ ఎన్నికల అధికారులతో ఓటర్ల ప్రత్యేక సమగ్ర సవరణ మ్యాపింగ్ ప్రక్రియపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ముఖ్య ఎలక్ట్రోరల్ అధికారి మాట్లాడుతూ, రాష్ట్రంలో త్వరలో చేపట్టనున్న ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ కార్యక్రమంలో భాగంగా ఓటర్ల మ్యాపింగ్ ప్రక్రియను సమర్థవంతంగా నిర్వహించాలని అధికారులకు సూచించారు. బూత్ స్థాయి అధికారులు (బిఎల్ఓలు), సూపర్వైజర్లు ఇంటింటికి వెళ్లి ఓటర్ల వివరాలను సేకరించాలని తెలిపారు.

బూత్ స్థాయి అధికారుల వివరాలను ప్రజలకు విస్తృతంగా తెలియజేయాలని, మ్యాపింగ్ ప్రక్రియను వేగవంతం చేసేందుకు స్వయం సహాయక సంఘాల సభ్యుల సహకారం తీసుకోవాలని సూచించారు. అలాగే గుర్తింపు పొందిన రాజకీయ పార్టీలతో తరచుగా సమీక్ష సమావేశాలు నిర్వహించి, మ్యాపింగ్ ప్రక్రియకు సంబంధించిన సందేహాలను నివృత్తి చేయాలని తెలిపారు.

పెండింగ్‌లో ఉన్న ఫారం-6, ఫారం-7, ఫారం-8 దరఖాస్తులను త్వరితగతిన పరిష్కరించాలని ఆదేశించారు.

జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ మాట్లాడుతూ, రాష్ట్ర ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణకు అవసరమైన చర్యలు చేపడుతున్నామని తెలిపారు.

తెలంగాణ రాష్ట్రం ఎలక్టోరల్ రోల్ ప్రత్యేక సవరణ కార్యక్రమం ప్రారంభానికి ముందుగా సర్ మ్యాపింగ్ శాతాన్ని పెంచాలని, అలాగే మ్యాపింగ్ పనులను వేగవంతంగా పూర్తి చేయుటకు అవసరమైన చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. సంబంధిత అధికారులకు ఎలక్టోరల్ రోల్ సర్ మ్యాపింగ్ పనులను ప్రత్యేక దృష్టితో పర్యవేక్షించి, నిర్దేశిత గడువులోగా పూర్తి చేయాలని ఆదేశించారు. ఓటర్ల మ్యాపింగ్ ప్రక్రియను త్వరితగతిన పూర్తి చేసి, ప్రతి అర్హుడూ ఓటరు జాబితాలో మ్యాపింగ్ అయ్యేలా చర్యలు తీసుకోవాలని గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ద్వారా నియమించబడిన బూత్ స్థాయి ఏజెంట్లతో సమన్వయం చేసుకుంటూ, పారదర్శకంగా స్పష్టతతో కూడిన ఓటరు జాబితా రూపకల్పనకు కృషి చేయాలని తెలిపారు ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో ఆర్‌డీఓ కామారెడ్డి తహసీల్దార్ కామారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# హైదరాబాద్ ఇస్రో ఎన్ ఆర్ ఎస్ సి లో శిక్షణకు చిన్న మల్లారెడ్డి విద్యార్థిని రావుల నిహారిక ఎంపిక

**కార్యక్రమంలో చోటు దక్కించుకొని కామారెడ్డి జిల్లాకు గర్వకారణమైన విద్యార్థిని**

**గ్రామీణ ప్రాంతం నుంచి అంతరిక్ష విజ్ఞాన ప్రపంచానికి అడుగులు వేస్తున్న నిహారిక**





**కామారెడ్డి రూరల్ మే 11 ప్రజా జ్యోతి** కామారెడ్డి మండలం చిన్న మల్లారెడ్డి గ్రామానికి చెందిన బాలుర ఉన్నత పాఠశాల విద్యార్థిని రావుల నిహారిక భారత అంతరిక్ష పరిశోధనా సంస్థ (ఇస్రో) ఆధ్వర్యంలో నిర్వహించే ప్రతిష్టాత్మక "యువిక -- యంగ్ సైంటిస్ట్ ప్రోగ్రామ్" శిక్షణ కార్యక్రమానికి ఎంపికై పాఠశాలకు, గ్రామానికి, కామారెడ్డి జిల్లాకే గర్వకారణంగా నిలిచింది. హైదరాబాద్ బాలానగర్‌లోని నేషనల్ రిమోట్ సెన్సింగ్ సెంటర్ (ఎన్ ఆర్ ఎస్ సి)లో ఈ నెల 10వ తేదీ నుండి 22వ తేదీ వరకు జరిగే ఈ జాతీయ స్థాయి శిక్షణ కార్యక్రమంలో దేశవ్యాప్తంగా ఎంపికైన ప్రతిభావంతులైన విద్యార్థులతో కలిసి నిహారిక పాల్గొననుంది. దేశం నలుమూలల నుండి వేలాది మంది విద్యార్థులు దరఖాస్తు చేసుకున్న ఈ కార్యక్రమానికి మెరిట్ ఆధారంగా మాత్రమే ఎంపికలు నిర్వహించగా, చిన్న గ్రామానికి చెందిన విద్యార్థిని రావుల నిహారిక తన ప్రతిభతో ఎంపిక కావడం విశేషం. సాధారణ కుటుంబ నేపథ్యం నుంచి వచ్చిన ఒక విద్యార్థిని జాతీయ స్థాయి అంతరిక్ష శిక్షణ కార్యక్రమానికి ఎంపిక కావడం గ్రామ ప్రజల్లో ఆనందాన్ని నింపింది. విద్యార్థుల్లో విజ్ఞాన శాస్త్రంపై ఆసక్తిని పెంపొందించడం, అంతరిక్ష రంగంపై అవగాహన కల్పించడం, భవిష్యత్తు శాస్త్రవేత్తలను తీర్చిదిద్దడం లక్ష్యంగా ఇస్రో ప్రతి సంవత్సరం "యువిక" కార్యక్రమాన్ని నిర్వహిస్తోంది. ఈ శిక్షణలో భాగంగా విద్యార్థులకు అంతరిక్ష పరిశోధన, ఉపగ్రహాల నిర్మాణ విధానం, రాకెట్ ప్రయోగ సాంకేతికత, రిమోట్ సెన్సింగ్, ఉపగ్రహాల ద్వారా భూమి పరిశీలన, వాతావరణ అధ్యయనం, ప్రకృతి విపత్తుల అంచనా, ఆధునిక శాస్త్ర సాంకేతిక వినియోగం వంటి అనేక కీలక అంశాలపై ప్రముఖ శాస్త్రవేత్తలు, సాంకేతిక నిపుణులు ప్రత్యేక శిక్షణ అందించనున్నారు. అదేవిధంగా ఇస్రో శాస్త్రవేత్తలతో ప్రత్యక్షంగా ముచ్చటించే అవకాశం కూడా విద్యార్థులకు లభించనుంది. ఈ సందర్భంగా పాఠశాల భౌతిక రసాయన శాస్త్ర ఉపాధ్యాయుడు శ్రీ ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ, గ్రామీణ ప్రాంత విద్యార్థులు కూడా కృషి, పట్టుదల ఉంటే జాతీయ స్థాయిలో రాణించగలరని నిహారిక నిరూపించిందన్నారు. సైన్స్‌పై ప్రత్యేక ఆసక్తి కలిగిన నిహారిక చదువులో ఎప్పుడూ ముందుంటుందని, ఉపాధ్యాయుల సూచనలను క్రమశిక్షణతో పాటిస్తూ ఈ విజయాన్ని సాధించిందని తెలిపారు. ఈ శిక్షణ ఆమె భవిష్యత్తుకు గొప్ప మార్గదర్శకంగా నిలుస్తుందని పేర్కొన్నారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీ కే. సాయి రెడ్డి మాట్లాడుతూ, చిన్న మల్లారెడ్డి పాఠశాల విద్యార్థిని ఇస్రో వంటి ప్రతిష్టాత్మక సంస్థ నిర్వహించే కార్యక్రమానికి ఎంపిక కావడం పాఠశాల చరిత్రలో ఒక మైలురాయిగా నిలుస్తుందన్నారు. గ్రామీణ ప్రభుత్వ పాఠశాలల విద్యార్థుల్లో అపారమైన ప్రతిభ దాగి ఉందని, సరైన ప్రోత్సాహం లభిస్తే వారు జాతీయ స్థాయిలో సత్తా చాటగలరని చెప్పారు. నిహారిక భవిష్యత్తులో శాస్త్రవేత్తగా ఎదిగి దేశానికి సేవ చేయాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు, గ్రామ పెద్దలు మరియు గ్రామస్థులు రావుల నిహారికకు ఘన అభినందనలు తెలియజేస్తూ, ఆమె మరింత ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు. చిన్న మల్లారెడ్డి గ్రామం నుంచి ఒక విద్యార్థిని అంతరిక్ష విజ్ఞాన రంగంలో అడుగులు వేయడం పట్ల గ్రామ ప్రజలు ఆనందం వ్యక్తం చేస్తూ, ఇది గ్రామ యువతకు స్ఫూర్తిదాయకమని పేర్కొన్నారు.

## ఎల్లారెడ్డిలో సర్పంచులు, పురపాలక సభ్యులకు విద్యాశాఖ వర్క్‌షాప్

**గాంధారి, మే 11 (ప్రజాజ్యోతి)** పాఠశాల విద్య--ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా ప్రభుత్వం చేపట్టిన 99 రోజుల కార్యాచరణ ప్రణాళిక మేరకు మే 11 నుంచి 17 వరకు నిర్వహించనున్న విద్యా వారోత్సవాల నేపథ్యంలో ఎల్లారెడ్డిలో నియోజకవర్గ స్థాయి వర్క్‌షాప్ నిర్వహించనున్నారు. పాఠశాల అభివృద్ధిలో సమాజ భాగస్వామ్యాన్ని బలోపేతం చేయడం లక్ష్యంగా సర్పంచులు, పురపాలక సభ్యులకు అవగాహన కల్పించేందుకు ఈ కార్యక్రమాన్ని చేపడుతున్నట్లు విద్యాశాఖ అధికారులు తెలిపారు. ఈ నెల 13న ఉదయం 9 గంటలకు ఎల్లారెడ్డి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో వర్క్‌షాప్ నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. నియోజకవర్గంలోని ప్రజాప్రతినిధులు హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని విద్యాశాఖ ఎల్లారెడ్డి నియోజకవర్గ అధికారులు కోరారు. ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధిలో ప్రజాప్రతినిధుల పాత్ర కీలకమని, విద్యార్థుల భవిష్యత్తు దృష్ట్యా అందరూ సహకరించాలని విజ్ఞప్తి చేశారు.

## జిల్లాలో రౌడీయిజాన్ని పూర్తిగా నిర్మూలిస్తాం

**రౌడీలపై ప్రత్యేక నిఘా "రౌడీ మేళ" ద్వారా మార్పు దిశగా అడుగు**

**సత్ప్రవర్తన కనబరిచిన 13 మంది రౌడీషీటర్ల షీట్ల తొలగింపునకు ప్రత్యేక కమిటీ ఏర్పాటు**

**10 ఏళ్ల మంచి ప్రవర్తనకు రౌడీషీట్ తొలగింపు అవకాశం**

**కమిటీ నివేదిక ఆధారంగా నిర్ణయం**

**జిల్లా పోలీస్ ఎస్పీ యం. రాజేష్ చంద్ర**




**కామారెడ్డి ప్రతినిధి మే 11. (ప్రజాజ్యోతి)** జిల్లాలో రౌడీయిజానికి పూర్తిగా ముగింపు పలుకుతామని, భయపెట్టి దందాలు చేయడం, బెదిరింపులు, గొడవలు సృష్టించడం వంటి అసాంఘిక చర్యలకు ఏమాత్రం సహనం ఉండదని జిల్లా ఎస్పీ యం. రాజేష్ చంద్ర, స్పష్టం చేశారు. అదే సమయంలో తమ ప్రవర్తన మార్చుకుని సాధారణ జీవితం గడుపుతున్న వారికి పోలీసులు ఎల్లప్పుడూ అండగా ఉంటారని తెలిపారు. సత్ప్రవర్తన కనబరిచిన 13 మంది రౌడీషీటర్ల షీట్ల తొలగింపునకు ప్రత్యేక కమిటీ ఏర్పాటు చేయడం, మార్పు చూపిన ప్రతి ఒక్కరికీ కొత్త జీవితానికి మార్గం కల్పించాలన్న పోలీసుల సంకల్పానికి నిదర్శనమని తెలిపారు. సోమవారం జిల్లా పోలీస్ కార్యాలయంలో జిల్లాలోని వివిధ పోలీస్ స్టేషన్ల పరిధిలో రౌడీ షీట్లు కలిగిన వ్యక్తులతో ప్రత్యేకంగా "రౌడీ మేళ" నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్పీ రౌడీషీటర్లతో ప్రత్యక్షంగా మాట్లాడి, చట్టవ్యతిరేక కార్యకలాపాలను పూర్తిగా మానుకుని కుటుంబ సభ్యులతో ప్రశాంతమైన జీవితం గడపాలని సూచించారు. ప్రజలను బెదిరించడం, డబ్బులు వసూలు చేయడం, గంజాయి విక్రయం, హత్యలు, హత్యాయత్నాలు, గొడవలు వంటి నేరాలకు పాల్పడితే కఠినమైన చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అవసరమైతే పీడీ యాక్ట్ నమోదు చేయడానికీ వెనుకాడబోమన్నారు. పోలీసు రికార్డులు, స్థానిక పోలీస్ అధికారుల నివేదికలు మరియు జిల్లా స్థాయి రౌడీ షీట్స్ రివ్యూ కమిటీ పరిశీలన ఆధారంగా సత్ప్రవర్తన కనబరిచిన 13 మంది రౌడీషీటర్ల షీట్ల తొలగింపునకు ప్రత్యేక కమిటీ ఏర్పాటు చేయబడినట్లు ఎస్పీ వెల్లడించారు. వీరంతా భవిష్యత్తులో కూడా ఎలాంటి నేరాలకు పాల్పడకుండా బాధ్యతాయుతమైన పౌరులుగా జీవించాలని ఆకాంక్షించారు. వరుసగా 10 సంవత్సరాల పాటు ఎలాంటి నేరాల్లో ప్రమేయం లేకుండా మంచి ప్రవర్తన కనబరిచిన వారికి నిష్పక్షపాత విచారణ అనంతరం జిల్లా అధికారుల కమిటీ సిఫారసు మేరకు రౌడీ షీట్లు తొలగించే అవకాశం ఉంటుందని తెలిపారు. అయితే మార్పు చూపకుండా తిరిగి నేరాలకు పాల్పడుతున్న వారి రౌడీ షీట్లు యథావిధిగా కొనసాగుతాయని, వారి కేసులను స్వయంగా పర్యవేక్షిస్తూ కోర్టుల్లో శిక్షలు పడేలా చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. సోషల్ మీడియాలో కత్తులు, ఆయుధాలతో ఫోటోలు పోస్టు చేయడం, ప్రజల్లో భయాందోళనలు కలిగించే విధంగా ప్రవర్తించడం వంటి చర్యలను కూడా తీవ్రంగా పరిగణిస్తామని ఎస్పీ హెచ్చరించారు. నేరరహిత సమాజ నిర్మాణం కోసం జిల్లా పోలీస్ యంత్రాంగం అహర్నిశలు కృషి చేస్తోందని, రౌడీషీటర్లలో సానుకూల మార్పు తీసుకురావడం ద్వారానే సమాజంలో శాంతి, భద్రతలు మరింత బలోపేతం అవుతాయని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ కే. నరసింహారెడ్డి, డీఎస్పీలు మధుసూదన్, విఠల్ రెడ్డి, స్పెషల్ బ్రాంచ్ ఇన్‌స్పెక్టర్ మధుసూదన్, డీసీఆర్‌బీ సీఐ మురళి, సీఐలు, ఎస్ఐలు మరియు పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

## గాంధారిలో పలు వివాహ వేడుకల్లో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే జాజాల సురేందర్



**గాంధారి, మే 11 (ప్రజాజ్యోతి)** మాజీ ఎమ్మెల్యే జాజాల సురేందర్ సోమవారం గాంధారి మండలంలోని పలు గ్రామాల్లో పర్యటించి బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తల కుటుంబాల్లో జరిగిన వివాహ వేడుకలకు హాజరయ్యారు. నూతన వధూవరులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలిపారు. గాంధారి మండలంలోని వెంకటాపూర్ తండాకు చెందిన బీఆర్ఎస్ పార్టీ కార్యకర్త నూనావత్ తుకారాం--చాంగీబాయి దంపతుల కుమార్తె సోనా వివాహ వేడుకకు హాజరైన మాజీ ఎమ్మెల్యే, నూతన దంపతులకు మంగళాశాసనాలు అందజేశారు. అనంతరం గండివేట్ గ్రామానికి చెందిన పార్టీ కార్యకర్త మంగలి శంకర్ కుమార్తె వివాహ కార్యక్రమంలో పాల్గొన్నారు. తదుపరి గాంధారిలోని హోరాలే ఫంక్షన్ హాల్‌లో పేట్ సంగం గ్రామానికి చెందిన పార్టీ కార్యకర్త కూచి రాజులు కుమార్తె వివాహ వేడుకలో పాల్గొని వధూవరులను ఆశీర్వదించారు. కార్యకర్తల కుటుంబాల్లో జరిగే శుభకార్యాల్లో పాల్గొనడం ఆనందంగా ఉందని ఈ సందర్భంగా జాజాల సురేందర్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమాల్లో మాజీ జెడ్పీటీసీ తానాజీ రావుతో పాటు బీఆర్ఎస్ పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు, గ్రామస్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# చిన్న మల్లారెడ్డి గ్రామంలో కుల గణన కార్యక్రమం

**ప్రజాప్రతినిధులు, ఆశా వర్కర్లు, గ్రామ ప్రజల సమిష్టి సహకారంతో విజయవంతం**




**కామారెడ్డి రూరల్ మే 11 ప్రజా జ్యోతి** కామారెడ్డి మండలంలోని చిన్న మల్లారెడ్డి గ్రామంలో ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన కుల గణన కార్యక్రమం సోమవారం ఘనంగా నిర్వహించబడింది. గ్రామ సర్పంచ్ భీమయ్య లక్ష్మీరాజు ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ ఆనందరావు, గ్రామ సెక్రెటరీ రాజేందర్, గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కమ్మరి సిద్ధరాములు, ఆశా వర్కర్లు, గ్రామ పంచాయతీ సిబ్బంది, యువకులు మరియు గ్రామ ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. గ్రామ అభివృద్ధి, సంక్షేమ పథకాల అమలు, సామాజిక వర్గాల పరిస్థితులపై సమగ్ర సమాచారం సేకరించేందుకు ప్రభుత్వం చేపట్టిన ఈ కుల గణన కార్యక్రమానికి గ్రామ ప్రజలు విశేష స్పందన తెలిపారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ భీమయ్య లక్ష్మీరాజు మాట్లాడుతూ కుల గణన కార్యక్రమం దేశ భవిష్యత్తుకు ఎంతో కీలకమైందని అన్నారు. గ్రామాలలో నివసిస్తున్న ప్రతి కుటుంబం యొక్క సామాజిక, ఆర్థిక పరిస్థితులను తెలుసుకుని ప్రభుత్వం మరింత సమర్థవంతమైన సంక్షేమ పథకాలు అమలు చేయడానికి ఈ గణన ఉపయోగపడుతుందని పేర్కొన్నారు. ప్రతి కుటుంబం సరైన వివరాలు అందించి ప్రభుత్వానికి సహకరించాలని ఆయన కోరారు. గ్రామ ప్రజల సహకారంతో కార్యక్రమం ప్రశాంతంగా కొనసాగుతోందని తెలిపారు.

మాజీ సర్పంచ్ ఆనందరావు మాట్లాడుతూ గ్రామ స్థాయి నుండి సమగ్ర సమాచారం సేకరించడం ద్వారా ప్రభుత్వానికి ప్రజల అసలు పరిస్థితులు తెలుస్తాయని అన్నారు. గ్రామాల్లోని వెనుకబడిన వర్గాలకు మరిన్ని అవకాశాలు కల్పించేందుకు కుల గణన ఉపయోగపడుతుందని పేర్కొన్నారు. ప్రతి ఒక్కరూ బాధ్యతగా పాల్గొని తమ కుటుంబ వివరాలను నమోదు చేయించుకోవాలని సూచించారు. గ్రామ సెక్రెటరీ రాజేందర్ మాట్లాడుతూ ప్రభుత్వం అందిస్తున్న మార్గదర్శకాల ప్రకారం గ్రామంలో ఇంటింటికీ వెళ్లి గణన నిర్వహిస్తున్నామని తెలిపారు. కుటుంబ సభ్యుల వివరాలు, విద్య, ఉపాధి, సామాజిక వర్గాల సమాచారం తదితర అంశాలను నమోదు చేస్తున్నామని చెప్పారు. ప్రజలు ఎలాంటి అపోహలు లేకుండా నిజమైన సమాచారం అందించాలని కోరారు.

గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కమ్మరి సిద్ధరాములు మాట్లాడుతూ ప్రజల అభివృద్ధి కోసం నిర్వహించే ప్రతి కార్యక్రమంలో గ్రామ ప్రజలు ఐక్యంగా పాల్గొనడం అభినందనీయమన్నారు. రాజకీయాలకు అతీతంగా గ్రామ అభివృద్ధి కోసం అందరూ కలిసి పనిచేయాల్సిన అవసరం ఉందని తెలిపారు. ప్రభుత్వం చేపడుతున్న కార్యక్రమాలకు గ్రామ ప్రజలు పూర్తి సహకారం అందించడం సంతోషకరమన్నారు. ఆశా వర్కర్లు గ్రామంలోని ప్రతి వీధిలో తిరుగుతూ ప్రజలకు అవగాహన కల్పించారు. కుల గణన కార్యక్రమం యొక్క ప్రాముఖ్యతను వివరిస్తూ ప్రతి కుటుంబం తమ వివరాలను ఖచ్చితంగా నమోదు చేయించుకోవాలని సూచించారు. గ్రామ మహిళలు, వృద్ధులు కూడా కార్యక్రమానికి చక్కటి సహకారం అందించారు. గ్రామ ప్రజలు మాట్లాడుతూ ప్రభుత్వానికి అవసరమైన సమాచారం అందించడం తమ బాధ్యత అని తెలిపారు. గ్రామ అభివృద్ధి, సంక్షేమ పథకాల అమలులో ఈ గణన ఉపయోగపడుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. చిన్న మల్లారెడ్డి గ్రామంలో ప్రజల భాగస్వామ్యంతో కుల గణన కార్యక్రమం విజయవంతంగా కొనసాగుతుండడం పట్ల అధికారులు సంతోషం వ్యక్తం చేశారు.

# ఇస్రోజీవాడిలో ఆధ్యాత్మిక సంబరాల సందడి

**శ్రీ శ్రీ రేణుక ఎల్లమ్మ జమదగ్నిల కళ్యాణ మహోత్సవాల్లో వెల్లువెత్తిన భక్తజనం**

**20వ వార్షికోత్సవ వేడుకల్లో యజ్ఞహోమాలు, అన్నసంతర్పణ, ఎడ్లబండ్ల ఊరేగింపుతో గ్రామమంతా పండుగ వాతావరణం**

**రేపు వైభవంగా శ్రీ రేణుక ఎల్లమ్మ జమదగ్ని కళ్యాణం --**

**బోనాలు, అన్నసంతర్పణకు భారీ ఏర్పాట్లు**







**కామారెడ్డి రూరల్ మే 11 ప్రజా జ్యోతి** గ్రామ సర్పంచ్ ఉప సర్పంచ్ గ్రామ కమిటీ సభ్యులు కామారెడ్డి మండలం ఇస్రోజీవాడి గ్రామంలో శ్రీ శ్రీ రేణుక ఎల్లమ్మ జమదగ్నిల కళ్యాణ మహోత్సవాల సందర్భంగా నిర్వహిస్తున్న 20వ వార్షికోత్సవ వేడుకలు గ్రామమంతా భక్తి పారవశ్యంతో కొనసాగుతున్నాయి. మూడు రోజుల పాటు నిర్వహిస్తున్న ఈ మహోత్సవాలు గ్రామ ప్రజల ఆధ్యాత్మిక విశ్వాసాలకు ప్రతీకగా నిలుస్తూ భక్తులను విశేషంగా ఆకట్టుకుంటున్నాయి. గ్రామ దేవత అయిన శ్రీ రేణుక ఎల్లమ్మ అమ్మవారి ఆశీస్సులు పొందేందుకు పరిసర గ్రామాల నుండి భక్తులు పెద్ద సంఖ్యలో తరలివస్తున్నారు. గ్రామ వీధులన్నీ విద్యుద్దీపాలతో అలంకరించబడగా, ఆలయ ప్రాంగణం పుష్పాలతో ముస్తాబై ఆధ్యాత్మిక శోభను సంతరించుకుంది. ఎక్కడ చూసినా భక్తి గీతాలు, డప్పు చప్పుళ్లు, మేళతాళాల నడుమ గ్రామమంతా పండుగ వాతావరణం నెలకొంది. మహిళలు సంప్రదాయ దుస్తుల్లో బోనాలు, పూజా సామగ్రితో ఆలయానికి చేరుకొని అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. యువత సేవా కార్యక్రమాల్లో పాల్గొంటూ భక్తులకు సహాయ సహకారాలు అందించారు. చిన్నారులు సంప్రదాయ వేషధారణలో పాల్గొని మహోత్సవాలకు మరింత ఆకర్షణను తీసుకొచ్చారు.

మహోత్సవాల్లో భాగంగా రెండవ రోజు ఉదయం 9 గంటలకు ఆలయ అర్చకులు మొగుళ్ల సాయిగౌడ్, రామాగౌడ్ ఆధ్వర్యంలో వేదమంత్రోచ్ఛారణల మధ్య యజ్ఞహోమ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. హోమగుండాల వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించగా భక్తులు పెద్ద సంఖ్యలో హాజరై మొక్కులు చెల్లించుకున్నారు. వేద పండితుల మంత్రోచ్ఛారణలతో ఆలయ ప్రాంగణం మారుమోగింది. యజ్ఞహోమాల సందర్భంగా భక్తులు కొబ్బరికాయలు కొట్టి అమ్మవారికి ప్రత్యేక నైవేద్యాలు సమర్పించారు.

మధ్యాహ్నం నిర్వహించిన అన్నసంతర్పణ కార్యక్రమం మహోత్సవాల్లో ప్రధాన ఆకర్షణగా నిలిచింది. గ్రామ ప్రజలతో పాటు పరిసర ప్రాంతాల నుంచి వచ్చిన భక్తులకు నిర్వాహకులు భక్తిశ్రద్ధలతో అన్నప్రసాదం వడ్డించారు. వందలాది మంది భక్తులు ఒకే చోట కూర్చొని ప్రసాదాన్ని స్వీకరించడం ప్రత్యేకంగా కనిపించింది. యువత, మహిళా సంఘాలు, సేవా సంఘాల సభ్యులు భక్తులకు నీరు, ప్రసాదాలు అందిస్తూ సేవా కార్యక్రమాల్లో పాల్గొన్నారు. గ్రామ ప్రజలు స్వచ్ఛందంగా ముందుకొచ్చి మహోత్సవ ఏర్పాట్లలో భాగస్వాములు కావడం అభినందనీయమని పలువురు పేర్కొన్నారు.

సాయంత్రం నిర్వహించిన ఎడ్లబండ్ల ఊరేగింపు గ్రామ ప్రజలను విశేషంగా ఆకట్టుకుంది. రంగురంగుల అలంకరణలతో ఎడ్లబండ్లను ప్రత్యేకంగా తీర్చిదిద్దగా, డప్పు వాయిద్యాలు, మేళతాళాల నడుమ గ్రామ వీధుల గుండా ఊరేగింపు ఘనంగా సాగింది. యువత నృత్యాలు చేస్తూ ఉత్సాహంగా పాల్గొనగా మహిళలు కోలాటాలు ఆడి సందడి చేశారు. చిన్నారులు సంప్రదాయ వేషధారణలో పాల్గొని ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. గ్రామ పెద్దలు ఈ ఊరేగింపును వీక్షిస్తూ యువతను అభినందించారు. ఈ మహోత్సవాల్లో గ్రామ సర్పంచ్ చిందం మల్లేష్, ఉప సర్పంచ్ సిద్ధం స్వామి, గ్రామ పాలకవర్గ సభ్యులు ప్రత్యేకంగా పాల్గొని కార్యక్రమాల నిర్వహణను పర్యవేక్షించారు. గ్రామ ప్రజలందరూ ఐక్యంగా కలిసి మహోత్సవాలను విజయవంతం చేయడం ఆనందంగా ఉందని వారు తెలిపారు. గ్రామంలో ప్రతి సంవత్సరం ఈ మహోత్సవాలను మరింత ఘనంగా నిర్వహించేందుకు గ్రామ ప్రజలందరూ సహకరిస్తున్నారని పేర్కొన్నారు.దఆలయ కమిటీ అధ్యక్షులు కంచర్ల లక్ష్మణ్ మాట్లాడుతూ, గ్రామ ప్రజల సహకారంతో 20వ వార్షికోత్సవాలను అత్యంత వైభవంగా నిర్వహిస్తున్నామని తెలిపారు. ఉపాధ్యక్షులు కడారి రాజమల్లు, క్యాషియర్ కనుకంటి సాయిలు ఏర్పాట్లను పర్యవేక్షిస్తూ భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చర్యలు తీసుకున్నారు. ఆలయ అర్చకులు మొగుళ్ల సాయిగౌడ్, రామాగౌడ్ ప్రత్యేక పూజలు నిర్వహించి భక్తులకు తీర్థప్రసాదాలు అందించారు. ఈ కార్యక్రమంలో వివిధ సంఘాల పెద్దమనుషులు బలవంత్ రావు, దుబ్బాక పెంటయ్య, దుబ్బాక రాజయ్య, పోచయ్య, కొత్తరాజు బాలమల్లు, దుబ్బాక సంతోష్, మల్లీ మనవ్, షేక్ అజిత్, లోకోటి మోహన్‌రావు, లక్ష్మి, కొత్త బాలమణి, కొప్పుల సాయవ్వ, మాదని నవీన్, చిట్కూరి ప్రణీత్, లోకోటి సుదర్శన్‌రావు, కడారి మల్లేష్ తదితరులు పాల్గొన్నారు. అలాగే గ్రామ యూత్ సభ్యులు, మహిళలు, గ్రామ పెద్దలు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాలను విజయవంతం చేశారు. మహోత్సవాల సందర్భంగా గ్రామంలో భక్తి వాతావరణం నెలకొనడంతో వ్యాపారాలు కూడా సందడిగా మారాయి. గ్రామానికి వచ్చిన భక్తులతో గ్రామ వీధులు కిటకిటలాడాయి. భక్తుల కోసం ప్రత్యేక తాగునీటి సదుపాయాలు, వైద్య సదుపాయాలు, పార్కింగ్ ఏర్పాట్లు చేయడం జరిగింది. గ్రామ యువత ట్రాఫిక్ నియంత్రణలో పాల్గొని భక్తులకు మార్గనిర్దేశం చేశారు.

రేపు ఉదయం 9 గంటలకు శ్రీ రేణుక ఎల్లమ్మ జమదగ్ని కళ్యాణ మహోత్సవం అత్యంత వైభవంగా నిర్వహించనున్నట్లు ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు. ఈ కళ్యాణోత్సవాన్ని దర్శించుకునేందుకు పరిసర గ్రామాల నుండి వేలాది మంది భక్తులు తరలివచ్చే అవకాశం ఉందని పేర్కొన్నారు. అనంతరం అన్నసంతర్పణ కార్యక్రమం నిర్వహించనున్నట్లు తెలిపారు. సాయంత్రం సంప్రదాయ బోనాల కార్యక్రమం అత్యంత ఘనంగా నిర్వహించనున్నట్లు వెల్లడించారు. మహిళలు బోనాలతో అమ్మవారికి మొక్కులు చెల్లించనున్నట్లు తెలిపారు.

గ్రామ ప్రజల ఐక్యత, భక్తి విశ్వాసాలు, యువత సేవా తత్పరత ఈ మహోత్సవాల్లో స్పష్టంగా కనిపిస్తున్నాయని పలువురు అభిప్రాయపడ్డారు. ఇస్రోజీవాడి గ్రామంలో జరుగుతున్న శ్రీ రేణుక ఎల్లమ్మ జమదగ్నిల కళ్యాణ మహోత్సవాలు ప్రాంతీయ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలుస్తూ భక్తులకు ఆధ్యాత్మిక ఆనందాన్ని పంచుతున్నాయి. ఈ మహోత్సవాలు గ్రామ ఐక్యతకు, సాంప్రదాయ పరిరక్షణకు నిదర్శనంగా నిలుస్తున్నాయని గ్రామ పెద్దలు పేర్కొన్నారు.

## విద్యార్థుల్లో నైపుణ్యం వెలికితీసేందుకే సమ్మర్ క్యాంపుల నిర్వహణ:

### జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్

**రాజన్న సిరిసిల్ల :** నిత్యం పుస్తకాలతో కుస్తీ పట్టే విద్యార్థులకు ఒత్తిడి కలగకుండా,వారిలో ఉన్న నైపుణ్యాలను వెలికితీసి వారి సామర్థ్యాన్ని పెంపొందించేందుకు సమ్మర్ క్యాంపులను నిర్వహించాలని ప్రభుత్వం నిర్ణయించిందని, విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ పిలుపునిచ్చారు. ప్రజాపాలన-ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణలో భాగంగా సోమవారం నుండి ఈ నెల 17 వరకు నిర్వహించనున్న విద్యా వారోత్సవాల సందర్భంగా సిరిసిల్ల పట్టణం గీతానగర్ లోని పీఎంశ్రీ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సోమవారం సమ్మర్ క్యాంపు ను జిల్లా కలెక్టర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ మాట్లాడుతూ. ప్రభుత్వ పాఠశాలల బలోపేతం, విద్యా వ్యవస్థలో చేపట్టిన సంస్కరణలు క్షేత్ర స్థాయిలో వివరించేందుకు రాష్ట్ర ప్రభుత్వం ప్రజాపాలన - ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణలో భాగంగా విద్యా వారోత్సవాలు నిర్వహించడానికి శ్రీకారం చుట్టిందని తెలిపారు.

## ప్రజావాణి కార్యక్రమంలో ప్రజల వినతులు స్వీకరించిన అదనపు ఎస్పీ ఎన్బి రత్నం

**మహబూబ్ నగర్ :** జిల్లా పోలీస్ కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ప్రజల వినతులను అదనపు ఎస్పీ ఎన్బి రత్నం నేరుగా స్వీకరించి శ్రద్ధగా విన్నారు. ప్రజలు తమ సమస్యలను వివరించగా, వాటిని పరిశీలించిన అదనపు ఎస్పీ సంబంధిత అధికారులతో వెంటనే ఫోన్ ద్వారా మాట్లాడి తక్షణ చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ప్రతి ఫిర్యాదును ప్రాధాన్యతగా తీసుకుని బాధితులకు త్వరితగతిన న్యాయం అందేలా చర్యలు చేపట్టాలని అధికారులకు సూచించారు. ప్రజలకు ఎప్పుడూ అందుబాటులో ఉంటూ, వారి సమస్యల పరిష్కారానికి పోలీస్ శాఖ కట్టుబడి పనిచేస్తుందని ఈ సందర్భంగా తెలిపారు. ఈ సందర్భంగా అదనపు ఎస్పీ ఎన్బి రత్నం మాట్లాడుతూ, ప్రజావాణి కార్యక్రమం ప్రజల సమస్యలను నేరుగా తెలుసుకుని వాటికి వేగవంతమైన పరిష్కారం చూపేందుకు ఒక వేదికగా పనిచేస్తోంది. ప్రతి ఫిర్యాదును బాధ్యతగా స్వీకరించి, ప్రజల్లో పోలీస్ శాఖపై నమ్మకాన్ని మరింత పెంపొందించేలా చర్యలు తీసుకుంటున్నాము" అని పేర్కొన్నారు.

# కోటలపల్లి గ్రామంలో కుల గణన కార్యక్రమం ప్రారంభం




**కామారెడ్డి రూరల్ మే 11 ప్రజా జ్యోతి** గ్రామ ప్రజలకు అవగాహన కల్పిస్తూ సూచనలు, సలహాలు అందించిన ప్రజాప్రతినిధులు సమగ్ర సమాచార సేకరణతో గ్రామాభివృద్ధికి బాటలు వేయనున్న కుల గణన కామారెడ్డి మండలంలోని కోటలపల్లి గ్రామంలో ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన కుల గణన కార్యక్రమం సోమవారం ఘనంగా ప్రారంభమైంది. గ్రామ సర్పంచ్ ఆకుల శ్యామ్‌కుమార్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ గోపాల్, గ్రామ పంచాయతీ సిబ్బంది, ఆశా వర్కర్లు, మహిళా సంఘాల సభ్యులు, యువకులు, గ్రామ పెద్దలు మరియు గ్రామ ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. గ్రామంలోని ప్రతి కుటుంబానికి చేరుకుని పూర్తి వివరాలు సేకరించేందుకు అధికారులు ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. గ్రామంలో అవగాహన ర్యాలీలు, సమావేశాలు నిర్వహిస్తూ ప్రజలకు కుల గణన ప్రాముఖ్యతను వివరించారు. ఈ సందర్భంగా గ్రామంలో నిర్వహించిన సమావేశంలో సర్పంచ్ ఆకుల శ్యామ్‌కుమార్ మాట్లాడుతూ ప్రభుత్వం చేపట్టిన కుల గణన కార్యక్రమం కేవలం సంఖ్యల నమోదు మాత్రమే కాదని, ఇది భవిష్యత్తు అభివృద్ధికి బలమైన పునాది అని పేర్కొన్నారు. గ్రామాల్లోని ప్రజల సామాజిక, ఆర్థిక, విద్యా పరిస్థితులపై సమగ్ర సమాచారం ప్రభుత్వానికి అందితేనే సరైన ప్రణాళికలు రూపొందించడానికి అవకాశం ఉంటుందని తెలిపారు. ప్రతి కుటుంబం నిజమైన వివరాలను అందించడం ద్వారా సంక్షేమ పథకాల అమలులో పారదర్శకత పెరుగుతుందని అన్నారు. గ్రామంలో నివసిస్తున్న ప్రతి వర్గానికి సమాన అవకాశాలు కల్పించేందుకు కుల గణన ఎంతో ఉపయోగపడుతుందని సర్పంచ్ పేర్కొన్నారు. గ్రామంలో వెనుకబడిన వర్గాలు, నిరుపేద కుటుంబాలు, ఉపాధి సమస్యలు ఎదుర్కొంటున్న ప్రజల పరిస్థితులను ప్రభుత్వం గుర్తించి ప్రత్యేక పథకాలు అమలు చేసే అవకాశాలు ఉంటాయని వివరించారు. గ్రామ ప్రజలు ఎలాంటి సందేహాలు లేకుండా అధికారులకు పూర్తి సహకారం అందించాలని కోరారు. ఉప సర్పంచ్ గోపాల్ మాట్లాడుతూ ప్రభుత్వం చేపట్టిన ప్రతి కార్యక్రమం ప్రజల భాగస్వామ్యంతోనే విజయవంతమవుతుందని అన్నారు. గ్రామ ప్రజలు రాజకీయాలకు అతీతంగా ఐక్యంగా నిలబడి కుల గణన కార్యక్రమానికి సహకరించడం అభినందనీయమన్నారు. ఇంటింటికీ వెళ్లే గణన సిబ్బందికి మర్యాదపూర్వకంగా స్పందించి అవసరమైన వివరాలు అందించాలని సూచించారు. గ్రామ అభివృద్ధి కోసం ప్రభుత్వం రూపొందించే భవిష్యత్ ప్రణాళికలకు ఈ గణన ఎంతో కీలకమని తెలిపారు. గ్రామ పంచాయతీ సిబ్బంది మాట్లాడుతూ ప్రభుత్వం నిర్దేశించిన మార్గదర్శకాల ప్రకారం ప్రతి ఇంటి వివరాలను నమోదు చేస్తున్నామని తెలిపారు. కుటుంబ సభ్యుల సంఖ్య, వారి విద్యార్హతలు, ఉపాధి, వృత్తి, సామాజిక వర్గం, ఆర్థిక పరిస్థితి తదితర అంశాలను నమోదు చేస్తున్నామని చెప్పారు. ఎలాంటి పొరపాట్లు జరగకుండా ప్రత్యేక జాగ్రత్తలు తీసుకుంటున్నట్లు తెలిపారు. ఆశా వర్కర్లు గ్రామంలోని ప్రతి వీధిలో తిరుగుతూ మహిళలకు, వృద్ధులకు, యువతకు అవగాహన కల్పించారు. కుల గణన వల్ల కలిగే ప్రయోజనాలను వివరిస్తూ ప్రతి కుటుంబం తమ వివరాలను ఖచ్చితంగా నమోదు చేయించుకోవాలని కోరారు. గ్రామ మహిళలు కూడా కార్యక్రమానికి విశేష సహకారం అందిస్తూ అధికారులకు అవసరమైన సమాచారం అందించారు. గ్రామ పెద్దలు మాట్లాడుతూ గతంలో ఎన్నో ప్రభుత్వ కార్యక్రమాలు గ్రామాల్లో నిర్వహించినప్పటికీ కుల గణన కార్యక్రమం ఎంతో ముఖ్యమైందని తెలిపారు. సమాజంలోని అన్ని వర్గాల పరిస్థితులు ప్రభుత్వానికి స్పష్టంగా తెలిసి భవిష్యత్తులో అభివృద్ధి కార్యక్రమాలు మరింత సమర్థవంతంగా అమలు కావడానికి ఇది దోహదపడుతుందని అభిప్రాయపడ్డారు. యువకులు మాట్లాడుతూ గ్రామ అభివృద్ధి కోసం ప్రభుత్వం చేపడుతున్న కార్యక్రమాలకు తమ పూర్తి సహకారం అందిస్తామని తెలిపారు. గ్రామంలో ప్రతి ఇంటికి వెళ్లి ప్రజలకు అవగాహన కల్పించేందుకు ముందుకు వచ్చారు. ప్రజలు కూడా స్వచ్ఛందంగా స్పందిస్తూ తమ కుటుంబ వివరాలను నమోదు చేయించుకోవడం విశేషం. గ్రామంలో కుల గణన కార్యక్రమం ప్రారంభం కావడంతో అధికారులు ప్రత్యేక పర్యవేక్షణ నిర్వహిస్తున్నారు. ప్రతి కుటుంబానికి సరైన సమాచారం నమోదు అయ్యేలా పలు బృందాలను ఏర్పాటు చేశారు. గ్రామంలోని దూర ప్రాంతాల వరకు వెళ్లి సమాచారం సేకరించేందుకు ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నారు. ప్రజల నుంచి మంచి స్పందన లభిస్తోందని అధికారులు తెలిపారు. గ్రామ ప్రజలు మాట్లాడుతూ కుల గణన ద్వారా ప్రభుత్వం గ్రామాల అసలు పరిస్థితులను తెలుసుకునే అవకాశం ఉంటుందని పేర్కొన్నారు. విద్య, ఆరోగ్యం, ఉపాధి, గృహాలు, మౌలిక వసతుల అభివృద్ధికి సంబంధించి మరిన్ని పథకాలు గ్రామాలకు వచ్చే అవకాశం ఉంటుందని ఆశాభావం వ్యక్తం చేశారు. గ్రామంలో ప్రశాంత వాతావరణంలో కుల గణన కార్యక్రమం కొనసాగుతుండడం పట్ల ప్రజలు సంతోషం వ్యక్తం చేస్తున్నారు. కార్యక్రమంలో గ్రామ పెద్దలు, మహిళా సంఘాల సభ్యులు, యువకులు, ఆశా వర్కర్లు, గ్రామ పంచాయతీ సిబ్బంది మరియు గ్రామ ప్రజలు పాల్గొన్నారు. కోటలపల్లి గ్రామంలో ప్రజాప్రతినిధుల సమన్వయం, గ్రామ ప్రజల సహకారంతో కుల గణన కార్యక్రమం విజయవంతంగా కొనసాగుతుండడం విశేషంగా నిలిచింది.

## కేంద్ర మంత్రి బండి సంజయ్ రాజీనామాకు డిమాండ్:

### వనపర్తిలో ఎన్ ఎస్ యూ ఐ గర్జన!


**వనపర్తి :** కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమారుడు బండి భగీరథ్‌పై నమోదైన పోక్సో (ఖూఅూా) కేస్ రాష్ట్రవ్యాప్తంగా పెను సంచలనం సృష్టిస్తోంది. ఈ నేపథ్యంలో ుఖఅఅ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ ఎన్ ఎస్ యూ ఐ రాష్ట్ర అధ్యక్షుడు యడవల్లి వెంకటస్వామి పిలుపు మేరకు, వనపర్తి జిల్లా కేంద్రంలో ఎన్ ఎస్ యూ ఐ జిల్లా నాయకులు బి.శ్రీకాంత్ ఆధ్వర్యం లో ఉవ్వెత్తున నిరసన చేపట్టడం జరిగింది.ఒక మైనర్ బాలికపై అఘాయిత్యానికి పాల్పడిన నిందితుడు ఎంతటి వారైనా సరే, చట్టం ముందు మోకరిల్లాల్సిందే. రాజకీయ పలుకుబడితో కేసును నీరుగార్చే ప్రయత్నం చేస్తే సహించేది లేదని ఎన్ ఎస్ యూ ఐ హెచ్చరించింది. బేటీ బచావో ? బేటీ పడావో" అని ప్రగల్భాలు పలికే బీజేపీ నాయకులు, తమ స్వంత ఇంట్లోనే మహిళల భద్రత గాలికి వదిలేశారని నాయకులు మండిపడ్డారు. బాధితురాలికి న్యాయం జరగాలంటే బండి సంజయ్ తక్షణమే తనమంత్రి పదవికి రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. ఈ కేసులో ఎటువంటి రాజకీయ ప్రమేయం లేకుండా, నిష్పక్షపాతంగా విచారణ జరిపి నిందితుడికి అత్యంత కఠినమైన శిక్ష పడేలా చూడాలని డిమాండ్ చేస్తూ వనపర్తి వీధుల్లో నిరసన హోరు వినిపించారు.అధికార గర్వంతో ఆడబిడ్డల ఆత్మగౌరవంతో ఆడుకుంటే చూస్తూ ఊరుకోం. చట్టం తన పని తాను చేయాలి, బాధితురాలికి సంపూర్ణ న్యాయం కలగాలి.ఈ కార్యక్రమం లో ఎన్ ఎస్ యూ ఐ జిల్లా నాయకులు బి. శ్రీకాంత్ , అనిల్ , శివ , అబ్రార్ , రఫీక్ , నరేష్ , కార్తీక్ , రాజు , భాను , శివాజీ , పవన్ , తదితరులు పాల్గొన్నారు.




# ముంబైలో గ్రాండ్‌గా 'పెద్ది' ట్రైలర్ లాంచ్..

## పాన్ ఇండియా మార్కెట్‌పై భారీ ఫోకస్!

టాలీవుడ్‌లో భారీ అంచనాలు నెలకొన్న పెద్ది సినిమా ఇప్పుడు మరోసారి హాట్ టాపిక్‌గా మారింది. ఇప్పటికే పోస్టర్లు, గ్లింప్స్‌తో భారీ హైప్ తెచ్చుకున్న ఈ చిత్రం ట్రైలర్‌ను ముంబైలో గ్రాండ్ ఈవెంట్ ద్వారా విడుదల చేయాలని మేకర్స్ ప్లాన్ చేసారు.మే 18న ముంబైలో జరగబోయే ఈవెంట్ ద్వారా ట్రైలర్ విడుదల చేస్తున్నట్టు అఫీషియల్ పోస్టర్ ద్వారా తెలియజేశారు. తెలుగు రాష్ట్రాలతో పాటు హిందీ మార్కెట్‌పై కూడా భారీ స్థాయిలో ఫోకస్ పెట్టిన చిత్ర బృందం, ట్రైలర్ లాంచ్‌ను బాలీవుడ్ మీడియా సమక్షంలో నిర్వహించేందుకు సిద్ధమవడం చర్చనీయాంశం అయింది. ప్రస్తుతం పాన్ ఇండియా సినిమాలకు ముంబై ప్రధాన ప్రమోషనల్ హబ్‌గా మారిన నేపథ్యంలో 'పెద్ది' టీమ్ కూడా అదే స్ట్రాటజీని ఫాలో అవుతోందని తెలుస్తోంది. ఈ ట్రైలర్ ఈవెంట్‌కు చిత్ర యూనిట్‌తో పాటు పలువురు బాలీవుడ్ ప్రముఖులు కూడా హాజరయ్యే అవకాశాలు ఉన్నాయని టాక్ వినిపిస్తోంది. ముఖ్యంగా హిందీ బెల్ట్‌లో సినిమాపై బజ్ పెంచేందుకు ప్రత్యేకంగా మీడియా ఇంటరాక్షన్స్, ఫ్యాన్స్ ఈవెంట్స్ కూడా ప్లాన్ చేస్తున్నట్లు సమాచారం. సినిమాలో హీరో పాత్రను ఇప్పటివరకు ఎప్పుడూ చూడని మాస్ అవతార్‌లో చూపించబోతున్నారనే ప్రచారం ఇప్పటికే అభిమానుల్లో ఆసక్తి పెంచింది. గ్రామీణ నేపథ్యంతో పాటు భారీ యాక్షన్ ఎలిమెంట్స్, భావోద్వేగ కథాంశం ఈ చిత్రానికి ప్రధాన బలంగా నిలుస్తాయని సినీ వర్గాలు చెబుతున్నాయి. ఇప్పటికే షూటింగ్ చివరి దశకు చేరుకున్న ఈ సినిమాకు సంబంధించిన పోస్ట్ ప్రొడక్షన్ పనులు కూడా శరవేగంగా సాగుతున్నట్లు తెలుస్తోంది. ముఖ్యంగా ట్రైలర్ కోసం ప్రత్యేకంగా హై వోల్టేజ్ యాక్షన్ షాట్స్, ఎమోషనల్ డైలాగ్స్‌ను కట్ చేస్తున్నారని సమాచారం. ముంబైలో ట్రైలర్ లాంచ్ నిర్వహించడం వెనుక మరో ముఖ్య కారణం హిందీ మార్కెట్‌లో భారీ ఓపెనింగ్స్ సాధించాలనే లక్ష్యమేనని ట్రేడ్ వర్గాలు విశ్లేషిస్తున్నాయి. ఇటీవల దక్షిణాది సినిమాలకు ఉత్తరాదిలో పెరుగుతున్న ఆదరణను దృష్టిలో పెట్టుకుని మేకర్స్ భారీ ప్రమోషన్ ప్లాన్ రూపొందించినట్లు తెలుస్తోంది. ఇక సోషల్ మీడియాలో కూడా 'పెద్ది'పై ఇప్పటికే భారీ చర్చ జరుగుతోంది. ట్రైలర్ విడుదల తర్వాత సినిమాపై అంచనాలు మరింత పెరిగే అవకాశం ఉందని అభిమానులు భావిస్తున్నారు. మొత్తానికి ముంబై వేదికగా జరగనున్న 'పెద్ది' ట్రైలర్ లాంచ్ ఈ సినిమాను పాన్ ఇండియా స్థాయిలో మరింత బలంగా నిలబెట్టే ఈవెంట్‌గా మారనుందని సినీ వర్గాలు అభిప్రాయపడుతున్నాయి.






# ప్రియాంకా చోప్రా వారణాసి షూటింగ్ అప్‌డేట్..!

ఎస్ఎస్ రాజమౌళి -మహేశ్ బాబు కాంబోలో రాబోతున్న మోస్ట్ అవెయిటెడ్ ప్రాజెక్ట్ వారణాసి బాలీవుడ్ భామ ప్రియాంకా చోప్రా ఫీ మేల్ లీడ్ రోల్ పోషిస్తుండగా.. మాలీవుడ్ స్టార్ యాక్టర్ పృథ్వీరాజ్ సుకుమార్ కీ రోల్‌లో నటిస్తున్నాడు. మైథాలజీ, సైన్స్ ఫిక్షన్ జోనర్ బ్యాక్‌డ్రాప్‌లో రాబోతున్న ఈ చిత్రానికి సంబంధించి ఏదో ఒక ఆసక్తికర అప్‌డేట్ నెట్టింట వైరల్ అవుతూ సినిమాపై క్యూరియాసిటీ పెంచుతున్నాయి. ఈ సినిమా షూటింగ్‌కు సంబంధించిన కీ అప్‌డేట్‌ను ప్రియాంకా చోప్రా సోషల్ మీడియా ద్వారా షేర్ చేసుకుంది. జర్నీలో ఉన్న ప్రియాంకా చోప్రా 'వారణాసి బయలుదేరుదాం'అంటూ ఇన్‌స్టాగ్రామ్‌లో పోస్ట్ పెట్టింది. తాజా పోస్ట్‌తో ప్రియాంకా చోప్రా వారణాసి తాజా షెడ్యూల్‌లో జాయిన్ అయినట్టు అర్థమవుతోంది. షూటింగ్‌కు అవసరమైన నీటి కొరత కారణంగా ఇటీవలే వారణాసి చిత్రీకరణ నిలిచిపోయిన విషయం తెలిసిందే. ఈ క్రమంలో ప్రియాంకా చోప్రా పోస్ట్ నెట్టింట వైరల్ అవుతోంది. శ్రీ దుర్గా ఆర్ట్స్ బ్యానర్‌పై కేఎల్ నారాయణ, ఎస్ఎస్ కార్తికేయ సంయుక్తంగా తెరకెక్కిస్తున్న ఈ మూవీలో మాధవన్, ప్రకాశ్ రాజ్ కీలకపాత్రల్లో నటిస్తున్నారు. ఎంఎం కీరవాణి మ్యూజిక్, బ్యాక్ గ్రౌండ్ స్కోర్ అందిస్తున్నాడు. ఫారెస్ట్ బ్యాక్‌డ్రాప్‌లో తెరకెక్కుతున్న ఈ చిత్రం రెండు పార్టులుగా రాబోతుంది. ఈ మూవీని 2027, 2029లలో ప్రపంచవ్యాప్తంగా గ్రాండ్‌గా విడుదల చేయాలని ప్లాన్ చేస్తున్నట్టు వార్తలు వస్తుండగా జక్కన్న టీం నుంచి క్లారిటీ రావాల్సి ఉంది.



# ఆరు నెలలు నరకం చూశా.. కంట్రోల్ చేసుకోలేక ఏడ్చేదాన్ని - కియారా అద్వానీ

తల్లి అయిన తర్వాత తన జీవితం పూర్తిగా మారిపోయింది అంటుంది బాలీవుడ్ బ్యూటీ కియారా అద్వానీ. తాజాగా ఆమె ప్రముఖ పాడ్‌కాస్ట్ హోస్ట్ రాజ్ షమానికి ఇంటర్వ్యూ ఇచ్చింది. ఈ సందర్భగా పోస్ట్‌పార్టమ్ (ప్రసవం తర్వాత తల్లి శరీరం, మానసిక స్థితిలో వచ్చే మార్పు) గురించి మాట్లాడుతూ.. ఎమోషనల్ అయింది. 'పాప పుట్టిన తర్వాత మొదటి ఆరు నెలలు నరకం చూశా. నాపై నాకే జాలి చూపించుకోవడం కష్టంగా అనిపించింది. చిన్న చిన్న విషయాలకే ఏడ్చేదాన్ని. నా భావోద్వేగాలను కంట్రోల్ చేసుకోలేకపోయేదాన్ని. నా మనసులోని భావాలను స్పష్టంగా అర్థం చేసుకోవడానికి, వాటికి ప్రాధాన్యత ఇవ్వడానికి సుమారు ఆరు నెలల సమయం పట్టింది. ఇంతకాలం కుటుంబం, పని, ఇతరుల గురించి మాత్రమే ఆలోచించిన నేను.. నా కోసం కూడా సమయం కేటాయించుకోవాల్సిన అవసరం ఉందన్న విషయం మాతృత్వం నేర్పింది. ఈ కష్ట సమయంలో నా భర్త సిద్ధార్థ్ మల్హోత్రా చాలా సపోర్ట్ చేశాడు. సినిమాలతో ఎంత బిజీగా ఉన్నా.. ప్రతి రోజు రాత్రి నా దగ్గరకే వచ్చేవాడు. డ్రైవ్‌కి తీసుకెళ్లేవాడు. ఆ చిన్న డ్రైవ్స్ కూడా నాకు ఎంతో మానసిక ప్రశాంతతను కలిగించేవి' అంటూ కియారా ఎమోషనల్ అయింది. ప్రస్తుతం ఆమె వ్యాఖ్యలు నెట్టింట వైరల్‌గా మారాయి.

# రూ.25 లక్షల ఆఫర్.. ఫామ్‌హౌస్‌కు రమ్మన్నారు.. కానీ

బిగ్‌బాస్ షోతో ఫేమస్ అయిన టాలీవుడ్ బ్యూటీ కిర్రాక్ సీత. బిగ్‌బాస్ సీజన్-8 కంటెస్టెంట్‌గా అభిమానులను మెప్పించింది. మొదట యూట్యూబర్‌గా కెరీర్ ప్రారంభించిన సీత 7 ఆర్ట్స్ సరయుతో కలిసి చాలా వీడియోలు చేసింది. అంతే కాకుండా బేబీ మూవీలో హీరోయిన్ పక్కన ఆకట్టుకుంది. ఈ సినిమాలో హీరోయిన్ ఫ్రెండ్‌గా నెగిటివ్ రోల్‌లో అద్భుతంగా నటించింది. బిగ్‌బాస్ షో మరింత ఫేమ్ తెచ్చుకుంది. తాజాగా ఓ ఇంటర్వ్యూకు హాజరైన ఈ ముద్దుగుమ్మ తనకెదురైన అనుభవాలను పంచుకుంది. కెరీర్ ప్రారంభంలో తనకు ఎదురైన క్యాస్టింగ్ కౌచ్ అనుభవాన్ని బయట పెట్టింది. ఓ సారి సినిమా ఛాన్స్ అని కాల్ చేసి అడిగారని తెలిపింది. 7 ఆర్ట్స్‌లో చేసే సమయంలోనే సినిమా ఛాన్స్ ఉందని ఫోన్ చేసి చెప్పారని గుర్తు చేసుకుంది. అయితే ఫామ్ హౌస్‌కి రావాలిని పిలిచారని తెలిపింది. మొదట సరే అన్నా.. కానీ నేను వెళ్లలేదు.. మళ్లీ రెండు రోజుల తర్వాత కాల్ చేసి అడిగారని పేర్కొంది. ఇక్కడికి వస్తే మీకు రూ.25 లక్షలు ఇస్తారని చెబితే నేను సున్నితంగా తిరస్కరించానని సీత వెల్లడించింది. కొంతమంది ఇలా నంబర్ దొరికితే చాలు కాల్ చేస్తుంటారని కిర్రాక్ సీత తెలిపింది. కేవలం టైమ్‌పాస్‌కు కూడా ఇలా కాల్స్ చేస్తారని వివరించింది. ఎలా ఉంటది అని నేను అడుగుతా.. ఇండస్ట్రీ గురించి మీకు తెలుసు కదా?? అని అంటారని పేర్కొంది. అప్పుడు నేను వెంటనే ఇలా అడగడానికి మీకు సిగ్గుందా? అని వెంటనే ఇచ్చిపడేస్తానని సీత వెల్లడించింది. ప్రస్తుతం ఈ కామెంట్స్ సోషల్ మీడియాలో వైరల్‌గా మారాయి.





# ఎర్రమందారంగా డస్కీ బ్యూటీ డింపుల్

ఈ ఏడాది ఇప్పటికే రెండు సినిమాలతో ప్రేక్షకుల ముందుకొచ్చిన శర్వానంద్.. త్వరలో 'భోగి'తో రాబోతున్నాడు. విలేజ్ యాక్షన్ ఎంటర్‌టైనర్‌గా దీన్ని తెరకెక్కిస్తున్నారు. సంపత్ నంది దర్శకుడు. ఆగస్టు 28న థియేటర్లలోకి రాబోతున్న ఈ చిత్రం నుంచి ఇప్పుడు డింపుల్ హయాతి ఫస్ట్ లుక్ రిలీజ్ చేశారు. ఇప్పటికే హీరోహీరోయిన్లు అయిన శర్వానంద్, అనుపమ పరమేశ్వరన్ లుక్స్ రిలీజ్ చేశారు. తాజాగా మందారం అనే పాత్రలో డింపుల్ హయాతి లుక్ రిలీజ్ చేశారు. ఇందులో ఎర్రచీరలో డిఫరెంట్‌గా కనిపించింది. ఈ ఏడాది సంక్రాంతికి 'భర్త మహాశయులకు విజ్ఞప్తి'లో ఓ హీరోయిన్‌గా చేసినప్పటికీ హిట్ అయితే దక్కలేదు. కెరీర్ ప్రారంభం నుంచి హీరోయిన్‌గా పలు సినిమాలు చేస్తున్న డింపుల్ హయాతికి సరైన సక్సెస్ రావట్లేదు. మరి 'భోగి'లో మందారం పాత్ర అయినా దాన్ని తీసుకొస్తుందేమో చూడాలి?

Printed and Published by V. Srinivas Reddy on behalf of M/s SAI KRISHNA PUBLICATIONS, Owned by M/s SAI KRISHNA PUBLICATIONS, Printed at – Sree Seshasai Enterprises, Plot No.98/1, Co-operative Industrial Estate, IDA Gandhinagar, Quthbullapur Mandal, Medchal-Malkajgiri District, Telangana. Published at H.No.3-5-182, Kotagally, Ushaprasad Multiplex back side, Nizambad District-503001, Telangana. Editor: V. SRINIVAS REDDY, RNI No. TELTEL/2010/35558 Phone No. 9440231967